తొలివార్త

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

www.tolivaartha.com

తెలుగు దిన పత్రిక

www.epaper.tolivaartha.com

ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ సంపుటి : 02 సంచిక : 200 గురువారం 26 - 11 - 2026 వెల : 4/- పేజీలు : 08

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial

best deal

HEALTH & WEALTH

"అవకాశాలను సృష్టించడం, ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడం."

We create opportunities | 9640707117 (What's up only)

తెలంగాణలో డిసెంబర్ 11న

ఖేలో ఇండియా పోటీలు

- అధికారులు నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని రేవంత్ రెడ్డి హెచ్చరిక
- పోటీల ఏర్పాట్ల పర్యవేక్షణకు పోటీ పర్యవేక్షణకు జిల్లాల వారీగా మంత్రులకు బాధ్యతలు అప్పగించాలని సీఎం సూచించారు
- నాణ్యత విషయంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు
- ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు ఏర్పాట్లపై సీఎం సమీక్ష



తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 25 :

రాష్ట్రవ్యాప్తంగా క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు ఏర్పాట్లు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో ఖేలో ఇండియా పోటీలపై సమీక్ష చేసిన ముఖ్యమంత్రి పలు సూచనలు ఇచ్చారు. డిసెంబరు 11 నుంచి 22 వరకు జరిగే పోటీల ప్రారంభోత్సవం ఎల్బీ స్టేడియంలో అదేవిధంగా ముగింపు వేడుకలు గచ్చిబౌలిలో నిర్వహించాలన్నారు. డిసెంబర్ 11న ఖేలో ఇండియా పోటీలను అట్టహాసంగా ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ఖేలో ఇండియా పోటీల ఏర్పాట్ల పర్యవేక్షణకు జిల్లాల వారీగా మంత్రులకు బాధ్యతలు అప్పగించాలని సీఎం సూచించారు. హైదరాబాద్‌కు పొన్నం ప్రభాకర్, రంగారెడ్డి జిల్లాకు శ్రీధర్ బాబు, మహబూబ్ నగర్ జూపల్లి కృష్ణారావు, వరంగల్‌లో పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కరీంనగర్‌కు అడ్లూరి లక్ష్మణ్, ఖమ్మం జిల్లాకు తుమ్మల నాగేశ్వర్ రావు, నిజామాబాద్‌లో సుదర్శన్ రెడ్డిని ఇంచార్జిగా నియమించాలని సీఎం తెలిపారు. ఖేలో ఇండియా పోటీల ఏర్పాట్లలో పోలీసు, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఖేలో ఇండియా పోటీకి దేశం నలుమూలల నుంచి వచ్చే 7,500 మందికి పైగా క్రీడాకారులకు తెలంగాణ - మిగతా 2 లో



కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి 1 టీఎంసీ నీళ్లు తేవాలి

- బీఆర్ఎస్ నేత శ్రీనివాస్ గౌడ్
- తుంగభద్ర నుంచి తక్షణమే నీటిని విడుదల చేయాలన్న శ్రీనివాస్ గౌడ్
- ఆర్డీఎస్ ఆయకట్టుకు నీరివ్వకుంటే 20 వేల ఎకరాల్లో పంట నష్టమని వ్యాఖ్య
- తుమ్మిళ్ల, ఆర్డీఎస్ చివరి తడులకు వెంటనే నీరు విడుదల చేయాలని డిమాండ్

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 25 :

తుంగభద్ర జలాశయం నుంచి రాజోలి బండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) ఆయకట్టుకు తక్షణమే చివరి తడుల కోసం 1 టీఎంసీ నీటిని విడుదల చేయించాలని మాజీ మంత్రి,బీఆర్ఎస్ నేత శ్రీనివాస్ - మిగతా 2 లో

స్కూల్ ఎడ్యుకేషన్‌లో ఇంటర్

విలీనంపై ఏకపక్ష నిర్ణయాలు వద్దు



- తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- విద్యారంగంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవద్దని ప్రభుత్వానికి సూచించిన కవిత
- స్టేక్‌హోల్డర్లతో సమగ్ర చర్చలు జరిపిన తర్వాతే ముందడుగు వేయాలని డిమాండ్
- కొత్త విధానంతో తల్లిదండ్రులపై మరింత ఫీజుల భారం పడుతుందని ఆందోళన

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 25 :

ఇంటర్మీడియట్ బోర్డును ఏకపక్షంగా స్కూల్ ఎడ్యుకేషన్‌లో విలీనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం యత్నిస్తోందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. విద్యారంగానికి సంబంధించిన - మిగతా 2 లో



ఏఐ కంట్రోల్ తప్పితే

ఆపడం ఎవరి వల్లా కాదు

- ఓపెన్‌ఏఐ మాజీ డైరెక్టర్ హెలెన్ టోనర్ సంచలన వార్నింగ్!
- ఏఐ దారితప్పితే ఆపేందుకు 'కిల్ స్విచ్' ఉండదన్న టోనర్
- అమెరికా, చైనా కలిసి పనిచేయకపోతే పెను ప్రమాదమని వెల్లడి
- ఏఐతో 'చెర్నోబిల్' తరహా మహా విపత్తు పొంచి ఉందన్న హింటన్
- ఆర్థిక, పవర్ గ్రిడ్ వ్యవస్థలను ఏఐ స్తంభింపజేసే ప్రమాదం

తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 25 :

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) పెను విధ్వంసకర శక్తుల చేతుల్లోకి వెళ్లినా లేదా నియంత్రణ కోల్పోయినా దాన్ని ఆపడానికి ఎలాంటి 'కిల్ స్విచ్' (ఎమర్జెన్సీ షట్‌డౌన్) పనిచేయదని ఓపెన్‌ఏఐ మాజీ బోర్డు సభ్యురాలు హెలెన్ టోనర్ తీవ్ర - మిగతా 2 లో

భారత్‌పై మరోసారి

వాణిజ్య కొరడా

- సరికొత్త సుంకాలకు అమెరికా రెడీ!
- భారత్‌పై అదనపు సుంకాల విధింపునకు ట్రంప్ సర్కారు కసరత్తు
- రాయితీలతో యూఎస్ కంపెనీలను దెబ్బతీస్తున్నారని ట్రంప్ ఆరోపణ
- సెక్షన్ 301 విచారణ నివేదికను వెల్లడించనున్న యూఎస్‌టీఆర్
- అత్యధిక భారత ఉత్పత్తులపై పెరగనున్న సుంకాల భారం
- ఉక్కు, అల్యూమినియం, వాహన రంగానికి మినహాయింపు ఉండే ఛాన్స్



2 లో..

డిసెంబర్ 5 నుంచి

ఏపీ శాసనసభ సమావేశాలు



- పెట్టుబడుల రక్షణ చట్టంపై బిల్లు పెట్టే అవకాశం
- ఏపీ శాసనసభ శీతాకాల సమావేశాలకు డేట్ ఫిక్స్
- పెట్టుబడుల రక్షణ చట్టం' బిల్లును సభలో ప్రవేశపెట్టే అవకాశం
- రాజకీయ మార్పులతో సంబంధం లేకుండా పరిశ్రమలకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
- ఇటీవల సీఐఐ సదస్సులో భారీ పెట్టుబడుల ఒప్పందాల నేపథ్యంలో కీలక అడుగు

తొలివార్త,అమరావతి, నవంబర్ 25 :

ఆంధ్రప్రదేశ్ శాసనసభ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'పెట్టుబడుల రక్షణ చట్టం' ఇన్వెస్ట్‌మెంట్ - మిగతా 2 లో



రికార్డు స్థాయికి పడిపోతున్న ఉష్ణోగ్రతలు

- గజగజ వణుకుతున్న జమ్మూకశ్మీర్
- జమ్మూకశ్మీర్‌లో గణనీయంగా పడిపోతున్న కనిష్ఠ ఉష్ణోగ్రతలు
- శ్రీనగర్‌లో ఈ సీజన్‌లోనే అత్యల్పంగా మైనస్ 1.9 డిగ్రీల నమోదు
- పొడి వాతావరణం కారణంగా శ్రీనగర్‌లో క్షీణిస్తున్న గాలి నాణ్యత
- డిసెంబర్ 3 వరకు పొడి వాతావరణమే ఉంటుందని వాతావరణ శాఖ అంచనా
- నిత్యావసరాల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని తెలిపిన అధికారులు

తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 25 :

జమ్మూకశ్మీర్‌ను చలి వణికిస్తోంది. కేంద్ర పాలిత ప్రాంత వ్యాప్తంగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు రోజురోజుకు పడిపోతున్నాయి. - మిగతా 2 లో



"మేం బిచ్చగాళ్లం కాదు"

- యూపీలో కాంగ్రెస్, ఎస్పీ మధ్య సీట్ల చిచ్చు
- ఎస్పీ ఏకపక్షంగా ఐదుగురు అభ్యర్థుల ప్రకటన
- కాంగ్రెస్ అడుగుతున్నది 100 పైగా.. ఎస్పీ ఇస్తామనేది 26 సీట్లే
- ఇమ్రాన్ మసూద్ ఇలాకా సహారన్‌పుర్‌లోనూ ఎస్పీ అభ్యర్థి
- "మేము బిచ్చగాళ్లం కాదు" అంటూ ఇమ్రాన్ మసూద్ ఫైర్
- ఎస్పీకి వ్యతిరేకంగా సొంత అభ్యర్థులను దించే యోచన

తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 25 :

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మిత్రపక్షాలైన సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ), కాంగ్రెస్ మధ్య సీట్ల సర్దుబాటు వివాదం ముదురుతోంది. స్థానాల పంపకంపై చర్చలు కొనసాగుతుండగానే ఎస్పీ ఐదుగురు అభ్యర్థులతో జాబితా - మిగతా 2 లో

ప్రజలపై భారం లేకుండా

ఆదాయం పెంచాలి

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- పన్నుల భారం వేయకుండా కొత్త ఛార్జీలు పెంచకుండా ప్రభుత్వ ఆదాయం పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు
- శాఖల్లో లీకేజీలను అరికట్ట ఆదాయ వృద్ధి సాధించాలని స్పష్టం చేశారు
- రాష్ట్ర సొంత ఆదాయంలో 18.7 శాతం వృద్ధి నమోదు
- నవంబర్ 23 నాటికే 58 శాతం వార్షిక లక్ష్యం పూర్తి
- వాణిజ్య, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్ శాఖల్లో పెరిగిన రాబడి
- పన్నుల పరిశీలన, ఆడిట్‌లలో ఏఐ సాంకేతికత వినియోగం



తొలివార్త,అమరావతి, నవంబర్ 25 :

ప్రజలపై అదనపు పన్నుల భారం వేయకుండానే ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేలా శాఖలు పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కొత్తగా ఛార్జీలు పెంచకుండా ఆదాయ లీకేజీలను అరికట్టి మెరుగైన ఫలితాలు సాధించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాలసీలు, సంస్కరణలతో వ్యవస్థలు గాడిలో పడుతున్నాయని రెండున్నరేళ్ల కూటమి పాలనలో పారదర్శకత, ఆన్‌లైన్ సేవలతో ఆదాయం పెరుగుతోందని వివరించారు. 2027 మార్చి నాటికి అన్ని వ్యవస్థల్లో వంద శాతం మెరుగైన ఫలితాలు సాధించేలా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.ఆదాయార్జన శాఖల్లో సాంకేతిక సంస్కరణల అమలుపై సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, గనులు, స్టాంపులు--రిజిస్ట్రేషన్లు, పురపాలక, పంచాయతీరాజ్, అటవీ శాఖలు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించారు. నియోజకవర్గ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు శాఖల వారీగా నమోదవుతున్న వృద్ధిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. భూముల మార్కెట్ విలువలు, రిజిస్ట్రేషన్ ఛార్జీలపై సమగ్ర అధ్యయనం చేయాలని స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖకు సూచించారు.లక్ష్య సాధనకు సాంకేతికతను విస్తృతంగా వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి - మిగతా 2 లో

స్థానిక ఎన్నికలకు

సర్వం సిద్ధం

- రంగంలోకి దిగిన 46 వేల మంది పోలీసులు.. డ్రోన్లు, బాడీ కెమెరాలతో నిఘా
- మున్సిపల్, గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు
- తొలి విడత పంచాయతీ, పురపాలక ఎన్నికలకు పోలీసుల భారీ బందోబస్తు
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రత
- నగదు, మద్యం పంపిణీని అరికట్టేందుకు విస్తృత తనిఖీలు



తొలివార్త,అమరావతి, నవంబర్ 25 :

గురువారం జరిగే మున్సిపల్, గ్రామ పంచాయతీ ఎన్నికలకు విస్తృత స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేశారు. ప్రధానంగా పల్నాడు నుంచి రాయలసీమ జిల్లాల వరకు ప్రత్యేక బృందాలు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటయ్యాయి. ఎస్పీ స్థాయి నుంచి హోంగార్డు వరకు ఈ ఎన్నికల కోసం దాదాపు 46 వేల పైచిలుకు - మిగతా 2 లో

సంపాదకీయం

చిగురించిన మైత్రి



నేపాల్ ప్రధాని బాలేంద్ర షా అతివేగంగా తన భారత పర్యటన ముగించారు. మార్చిలో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఏడాది పాటు స్వదేశం వదిలి ఎక్కడకూ పోయేది లేదని తీర్మానించుకున్న ఆయన ఆర్థిక అవసరాల రీత్యా ఆ ఒట్టు తీసి గట్టుమీద పెట్టారు, తన తొలి విదేశీ పర్యటన భారత్‌లోనే జరిపి సంప్రదాయాన్ని గౌరవించారు. మూడురోజుల పర్యటనను ఒకరోజుకు పరిమితం చేసుకున్నప్పటికీ, భారత్‌నుంచి భారీ సాయాన్నే అందుకున్నారు. ప్రధాని మోదీ ఆప్యాయంగా ఆలింగనం చేసుకొని స్వాగతించడం, రాష్ట్రపతి భవనంలో గౌరవవందనం అందుకోవడం, ద్రౌపది ముర్ముతో మర్యాదపూర్వక భేటీ ఇత్యాది స్వాగత సత్కారాలన్నీ బాలేన్‌కు చక్కగానే దక్కాయి. కొంతకాలంగా ఉభయదేశాల మధ్యా ఉన్న ఎడం ఈ పర్యటనతో తొలగిపోయిందని రాజకీయ విశ్లేషకులు సంతోషిస్తున్నారు.వరదలతో దెబ్బతిన్న నేపాల్‌కు అడిగినంత కాకపోయినా భారత్ బాగానే సాయం చేసిందని విదేశీపత్రికలు సైతం మెచ్చుకుంటున్నాయి. నేపాల్ సివిల్ సర్వీసెస్, పోలీసు, ఫోరెన్సిక్ రంగాల్లో శిక్షణలు, అక్కడ ఐఐటీ క్యాంపస్ ఏర్పాటు వంటి చర్యలు బాలేన్‌ను బలంగా ఎన్నుకున్న నేపాలీ యువత భవితకు ఉపకరిస్తాయి. ఉత్తరాఖండ్--నేపాల్ సరిహద్దులో రోడ్డువంతెన, పెట్రోలియం పైప్‌లైన్ రెండవదశ ఆరంభం, జలవిద్యుత్ ప్రాజెక్టుకు శంకుస్థాపన వంటి కార్యక్రమాలు ఆ దేశాభివృద్ధికి ఉపకరిస్తాయి. కాండ్లా ఓడరేవును నేపాల్‌ను వాడుకోనివ్వడం దాని అంతర్జాతీయ వాణిజ్యం పెరుగుదలకు ఉపకరిస్తుంది. 'వికసిత భారత్--సమున్నత నేపాల్' పేరిట విడుదల చేసిన ఉమ్మడి దార్శనిక పత్రం ఇరుదేశాల మధ్య సహకారానికి బాటలు వేస్తుంది. ఇక, మోదీ పరిభాషలో చెప్పాలంటే రాముడినీ సీతనూ కలిపే అయోధ్య--జనక్‌పూర్ రైలు సర్వీసు ఉభయదేశాల సాంస్కృతిక, ఆధ్యాత్మిక బంధాన్ని బలోపేతం చేస్తుంది. గత పాలకుడు కేపీ శర్మ ఓలీ తన భారతవ్యతిరేక చైనాఅనుకూల రాజకీయాలకోసం సీత పేరును సైతం వాడుకున్న విషయం తెలిసిందే.'బిగ్ బ్రదర్' వ్యతిరేక నేపాలీ రాజకీయాల్లో బాలెన్ పర్యటనమీద విమర్శలు సహజం. పర్యటనకు ముందు ప్రధాన ప్రతిపక్ష నాయకులతో, అధ్యక్షుడితో భేటీ అయి, భారత్‌తో ఏయే అంశాలు చర్చించాలో బాలెన్ నిర్ణయించలేదన్నది ఆరోపణ. ముఖ్యంగా, కాలాపానీ, లిపులేఖ్, లింపియధురా, సుస్తా వంటి సరిహద్దు వివాదాలను భారత ప్రధాని సమక్షంలో లేవనెత్తనందుకు బాలెన్‌ను అవి తప్పుబడుతున్నాయి. ఆర్థికసాయం, అభివృద్ధి ప్రాజెక్టుల ముసుగులో నేపాల్ సార్వభౌమాధికారానికి సంబంధించిన కీలకాంశాలను ఈయన వెనక్కునెట్టేశారన్నది విమర్శ. ఆరునెలల క్రితం, నేపాల్ పార్లమెంట్‌లో భారతదేశంతో ఉన్న సరిహద్దు వివాదాలమీద చర్చ జరుగుతున్న సందర్భంలో, భారత్ మాత్రమే నేపాల్ భూభాగాలు ఆక్రమించలేదని, నేపాల్ సైతం పలుచోట్ల భారత్ భూభాగంలోకి చొచ్చుకెళ్ళిందన్న అర్థంలో బాలెన్ వ్యాఖ్యానించి అక్కడి విపక్షాలు, విద్యార్థి సంఘాలు, మీడియా విమర్శలకు గురైన విషయం తెలిసిందే. వివాదాస్పద ప్రాంతాలన్నింటినీ కేపీశర్మ ఓలీ ప్రధానిగా ఉన్నప్పుడు నేపాల్ అధికారిక మ్యాపులో చేర్చితే, తాము ఎంతో ఘనంగా ఎన్నుకున్న ప్రస్తుత పాలకుడు భిన్నంగా మాట్లాడటం నేపాలీలకు రుచించలేదు. పార్లమెంట్‌లో మిగతావారంతా భారత్‌ను బూచిగా చూపుతూంటే, ఈయన మాత్రం సరిహద్దువివాదాలన్నీ సంక్లిష్టమైనవనీ, చారిత్రక అంశాలతో ముడిపడివున్నవనీ ఏదో చెప్పబోయి ఎదురుదెబ్బతిన్నారు. ఎన్నికల ప్రచారంలో ఈయన కూడా దూకుడుగా భారత్ వ్యతిరేక వ్యాఖ్యలు చేసినవాడే. ఖాట్మండూ మేయర్‌గా ఉన్నప్పుడు భారత్ భూభాగాలను చేర్చి గ్రేటర్ నేపాల్ మ్యాప్‌ను ప్రదర్శించినవాడే. భారత్‌కు తాను సన్నిహితం కాదని అనిపించుకోవడానికి ఇంతకాలం ఇక్కడ కాలూనలేదు కానీ, వరదసాయం అవసరపడింది. సమానహోదాలో ఉన్నవారితోనే భేటీ అవుతానంటూ గతంలో భారత విదేశాంగశాఖ కార్యదర్శికి కూడా అపాయింట్‌మెంట్ ఇవ్వని ఆయన ప్రస్తుత పర్యటన నష్టనివారణకు ఉపకరించవచ్చు. తాను చదువుకున్న బెంగుళూరుతో పాటు, మరో రెండు రాష్ట్రాల్లో పర్యటించాలని ముందుగా అనుకున్నప్పటికీ, ప్రధాన ద్వైపాక్షిక చర్చలు జరిగే దేశ రాజధానికే తన పర్యటనను పరిమితం చేసుకున్నాడు ఆయన. అట్టహాసాలకు ఆడంబరాలకు దూరంగా ఉంటూ భారత్‌తో రాసుకుపూసుకు తిరిగినట్టుగా కనిపించకుండా, అతితక్కువ సమయంలోనే ఎక్కువ రాబట్టుకొని వెళ్ళిన బాలెన్ క్విక్‌టూర్ బాగుంది.

ప్రజలపై భారం లేకుండా ఆదాయం పెంచాలి

మొదటిపేజీ తరువాయి - దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ శాఖలన్నీ ప్రత్యేక సావరిన్ ఏఐ స్టాక్ ద్వారా ఆదాయార్జనను మెరుగుపర్చుకోవాలని ఆదేశించారు. డేటా లేక్ ద్వారా వివిధ శాఖల సమాచారాన్ని సమన్వయం చేసి విశ్లేషించాలన్నారు. ఎక్కడా రెవెన్యూ లీకేజీలకు అవకాశం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ప్రతి వారం ఆదాయార్జనపై సమీక్షించుకోవాలని సూచించారు. నివేదికలు సిద్ధం చేసి అవసరమైన మార్పులు చేసుకుంటూ లక్ష్యాలను చేరుకోవాలన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలు ఆదాయంలోనూ ప్రతిబింబించాలని చెప్పారు.మద్యం తయారీ నుంచి విక్రయం వరకు పూర్తి స్థాయిలో ట్రాకింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖను ఆదేశించారు. వాహనాల లోడ్, ఈ-వేబిల్స్ సహా రవాణా రంగంలోని కార్యకలాపాలను ఎలక్ట్రానిక్ విధానంలో పర్యవేక్షించాలని రవాణా శాఖకు సూచించారు. తనిఖీలు, పర్యవేక్షణలో సాంకేతికతను వినియోగించుకుని ఆదాయ నష్టాలను నివారించాలన్నారు. 2026--27 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర సొంత ఆదాయం గణనీయంగా పెరిగింది. నవంబర్ 23 నాటికి రూ.74,342 కోట్లకు చేరినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గత ఏడాది ఇదే సమయానికి రూ.62,604 కోట్ల ఆదాయం సమకూరింది. ఈసారి అదనంగా రూ.11,738 కోట్లు వచ్చాయి. 18.7 శాతం వృద్ధి నమోదైంది. వార్షికంగా రూ.1,27,506 కోట్ల ఆదాయం లక్ష్యంగా నిర్దేశించుకోగా ఇప్పటికే 58 శాతం సాధించినట్లు అధికారులు వెల్లడించారు.పన్నుల ద్వారా వచ్చిన ఆదాయం గత ఏడాది ఇదే కాలంలో రూ.53,692 కోట్లు కాగా ఈసారి రూ.63,796 కోట్లకు పెరిగింది. పన్నుల రూపంలో అదనంగా రూ.10,104 కోట్లు సమకూరాయి. పన్ను ఆదాయంలో 18.8 శాతం వృద్ధి నమోదైంది. పన్నేతర ఆదాయంలో 31.3 శాతం వృద్ధి కనిపించింది. వాణిజ్య పన్నుల ఆదాయం 18.3 శాతం పెరిగి రూ.38,241 కోట్లకు చేరింది. ఈ విభాగంలో అదనంగా రూ.5,917 కోట్లు వచ్చాయి. జీఎస్టీ ఆదాయం 18.1 శాతం వృద్ధితో రూ.24,073 కోట్లకు చేరింది. గత ఏడాదితో పోలిస్తే రూ.3,694 కోట్లు అదనంగా సమకూరాయి.ఎక్సైజ్ శాఖ ఆదాయం రూ.20,083 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే రూ.3,287 కోట్లు అదనంగా వచ్చాయి. 19.6 శాతం వృద్ధి నమోదైంది. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం 16.6 శాతం పెరిగి రూ.8,020 కోట్లకు చేరింది. వాహన పన్నుల ద్వారా రూ.3,649 కోట్లు సమకూరాయి. ఈ విభాగంలో 17.3 శాతం వృద్ధి నమోదైంది. గనులు, భూగర్భ శాఖ ఆదాయం 13.2 శాతం పెరిగి రూ.2,086 కోట్లకు చేరింది. అటవీ శాఖ ఆదాయం 22.3 శాతం వృద్ధితో రూ.22 కోట్లుగా నమోదైంది. పన్నేతర ఆదాయం గత ఏడాది రూ.1,330 కోట్లు ఉండగా ఈసారి రూ.2,091 కోట్లకు పెరిగింది.స్థానిక సంస్థల్లోనూ పన్నుల వసూళ్ల వివరాలను అధికారులు సమీక్షకు సమర్పించారు. ఏప్రిల్ 1 నుంచి నవంబర్ 20 వరకు గ్రామ పంచాయతీలకు సుమారు రూ.239 కోట్ల పన్ను ఆదాయం వచ్చింది. పట్టణ స్థానిక సంస్థల ద్వారా రూ.2,366 కోట్ల ఆదాయం సమకూరింది. ఆస్తిపన్ను వసూళ్లను మరింత మెరుగుపర్చేందుకు 123 పట్టణ స్థానిక సంస్థల్లో ఏఐ ఆధారిత వ్యవస్థను అందుబాటులోకి తెచ్చినట్లు అధికారులు వివరించారు. వాణిజ్య పన్నుల శాఖలోనూ ఏఐ వినియోగాన్ని విస్తరించారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి పన్ను రిటర్నుల పరిశీలన, ఆడిట్, తనిఖీలు, న్యాయ వ్యవహారాల్లో కృత్రిమ మేధను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ గత ఏడాది రూ.1,015 కోట్ల పన్నులను డిజిటల్ విధానంలో వసూలు చేసినట్లు అధికారులు వివరించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్‌తో పాటు ఆర్థిక, రెవెన్యూ, ఎక్సైజ్, స్టాంపులు--రిజిస్ట్రేషన్లు, గనులు, రవాణా, పురపాలక, పంచాయతీరాజ్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలకు సర్వం సిద్ధం

మొదటిపేజీ తరువాయి - పోలీసులనుబందోబస్తు కోసం వినియోగిస్తున్నారు.గురువారం జరగనున్న 23 పట్టణ స్థానిక సంస్థల, గ్రామ పంచాయతీ తొలి విడత ఎన్నికలను స్వేచ్ఛగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ సిద్ధమైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేపట్టింది. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా 46,350 మంది పోలీస్ సిబ్బందిని బందోబస్తు విధులకు కేటాయించారు. 23 పట్టణ స్థానిక సంస్థలలో బందోబస్తు కోసం 16,701 మందిని, గ్రామ పంచాయతీ తొలి విడత ఎన్నికల కోసం 29,649 మంది పోలీసు సిబ్బందిని కేటాయించారు.జిల్లాల్లో అందుబాటులో ఉన్న పోలీస్ బలగాలతో పాటు 127 ప్లాటూన్ల ఏపీఎస్పీ ప్రత్యేక బలగాలను ఇందుకోసం వినియోగిస్తారు. రైల్వే, ఈగల్, ఇతర విభాగాలకు చెందిన బలగాలను కూడా ఎన్నికల బందోబస్తుకి వినియోగిస్తారు. జిల్లాల్లో అందుబాటులో ఉన్న బలగాల్లో 43 మంది ఎస్పీలు, 76 మంది అదనపు ఎస్పీలు, 179 మంది డీఎస్పీలు, 853 మంది సీఐలు లేదా ఆర్ఐలు, 1832 మంది ఎస్సైలు లేదా ఆర్ఎస్ఐలు, 3,601 మంది ఏఎస్ఐలు లేదా ఏఆర్ఎస్ఐలు, 5,869 మంది సివిల్ హెడ్ కానిస్టేబుళ్లు లేదా ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్లు, 2,1252 మంది సివిల్ పోలీస్ కానిస్టేబుళ్లు లేదా ఏఆర్పీసీలు, 7,957 మంది హోంగార్డులు, ఏపీఎస్పీ ఇతర విభాగాల సిబ్బంది 4,688 మంది ఉన్నారు.ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు నిరంతర నిఘా కోసం డ్రోన్స్, బాడీ ఓన్ కెమెరాలు, సీసీ టీవీ కెమెరాలు, వీడియోగ్రఫీ కూడా ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటులో భాగంగా పోలింగ్ కేంద్రాల వద్దనే ఉండేట్టుగా పోలీసులను పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేస్తున్నారు. వీరు కాకుండా స్ట్రైకింగ్, స్పెషల్ స్ట్రైకింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ తో నిరంతర పెట్రోలింగ్, సున్నితమైన ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా నిరంతర పహారా ఉంటుంది. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారిపై, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకునేందుకు వీటిని వినియోగిస్తారు.

డిసెంబర్ 5 నుంచి ఏపీ శాసనసభ సమావేశాలు

మొదటిపేజీ తరువాయి - ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లును సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ సమావేశాలు దాదాపు 15 రోజుల పాటు కొనసాగవచ్చని తెలుస్తోంది.రాష్ట్రానికి వచ్చే పారిశ్రామిక పెట్టుబడులకు రాజకీయ మార్పులతో సంబంధం లేకుండా చట్టపరమైన భరోసా కల్పించడమే ఈ నూతన చట్టం ప్రధాన ఉద్దేశం. రాష్ట్రంలో అధికారం మారినప్పుడు... పరిశ్రమలకు అందించే ప్రోత్సాహకాలు, భూ కేటాయింపుల విషయంలో భవిష్యత్తులో విధానపరమైన ఆకస్మిక మార్పులు జరగకుండా నిరోధించేందుకు ఈ బిల్లును రూపొందిస్తున్నారు. దేశంలోనే తొలిసారిగా ఈ తరహా చట్టాన్ని తీసుకొస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు.ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో రికార్డు స్థాయిలో దాదాపు రూ. 9.89 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయి. ఈ నేపథ్యంలో పారిశ్రామికవేత్తల్లో మరింత నమ్మకాన్ని పెంచేందుకు ఈ చట్టాన్ని వేగంగా తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయమై మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... "చాలా మంది పెట్టుబడిదారులు దీనిపై మమ్మల్ని అడిగారు. ప్రభుత్వం దీనిపై తీవ్రంగా ఆలోచిస్తోంది, కచ్చితంగా చట్టం తెస్తాం" అని పేర్కొన్నారు.మరోవైపు రాష్ట్రంలోని కీలక సాగునీటి ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితి, నిర్మాణ పనుల పురోగతి, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై కూడా ఈ అసెంబ్లీ సమావేశాల్లో సమగ్రంగా చర్చించనున్నారు.

ఏఐ కంట్రోల్ తప్పితే ఆపడం ఎవరి వల్లా కాదు

మొదటిపేజీ తరువాయి - హెచ్చరికలు జారీ చేశారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జార్జ్‌టౌన్ వర్సిటీకి చెందిన భద్రతా నిపుణురాలైన ఆమె ఏఐ ముప్పు తీవ్రతను వివరించారు.ఒక్క కిల్ స్విచ్‌తో అన్ని సమస్యలనూ పరిష్కరించడం అసాధ్యమని టోనర్ స్పష్టం చేశారు. కొన్ని రకాల అత్యవసర పరిస్థితుల్లో వేర్వేరు స్థాయుల్లో షట్‌డౌన్ లేదా ఓవర్‌రైడ్ వ్యవస్థలు ఉపయోగపడతాయేమో కానీ, ప్రపంచవ్యాప్తంగా వ్యాపించిన వ్యవస్థలను పూర్తిగా ఆపలేవని తెలిపారు. అమెరికా పరిధికి ఆవల, పూర్తి స్వయంప్రతిపత్తితో నడిచే కంప్యూటింగ్ వ్యవస్థలపై పనిచేసే ఏఐలను నియంత్రించడం ఎవరి వల్లా కాదని పేర్కొన్నారు. చైనా పోటీని బూచిగా చూపిస్తూ అత్యంత ప్రమాదకరమైన ఏఐ టెక్నాలజీని గుడ్డిగా అభివృద్ధి చేసుకుంటూ పోవడం ఆత్మహత్యాసదృశ్యమని అభిప్రాయపడ్డారు.మరోవైపు 'ఏఐ గాడ్‌ఫాదర్'గా పేరొందిన జెఫ్రీ హింటన్ సైతం ఏఐ ముప్పుపై తీవ్ర హెచ్చరికలు చేశారు. భవిష్యత్తులో విద్యుత్ లేదా ఆర్థిక వ్యవస్థలను స్తంభింపజేసేలా ఏఐ వల్ల 'చెర్నోబిల్' తరహా పెను విపత్తు సంభవించవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే ఏడాది లేదా రెండేళ్లలోనే ఇలాంటి దుర్ఘటన జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇలాంటి తీవ్రమైన రిస్కులు ఉంటాయని తెలిసినప్పటికీ ఎలాన్ మస్క్, మార్క్ జుకర్‌బర్గ్, శామ్ ఆల్ట్‌మన్ వంటి దిగ్గజాలు లాభాల కోసం పోటీపడుతున్నారని హింటన్ విమర్శించారు. ఏఐ చాట్‌బాట్లు సొంత భాషను అభివృద్ధి చేసుకుంటే నియంత్రణ పూర్తిగా చేజారిపోతుందని తేల్చిచెప్పారు.

తెలంగాణలో డిసెంబర్ 11న ఖేలో ఇండియా పోటీలు



మొదటిపేజీ తరువాయి - ఆతిథ్యం ఇవ్వనుంది. వీరితో పాటు మరో 1,500 మంది సహాయక సిబ్బంది, 1000 మంది టెక్నికల్ అధికారులు రానున్నారు. డిసెంబరు 11 నుంచి 22 వరకు ఈ కేఐవై గేమ్స్ జరగనున్నాయి.ఒక్కో విభాగానికి ఒకరిని ఇంఛార్జిగా పెట్టాలని సీఎం తెలిపారు. ఆహ్వానితులు, క్రీడాకారులకు వసతి, భోజన సదుపాయాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్టేడియాల పునరుద్ధరణతో పాటు ఖేలో ఇండియా పోటీల ఏర్పాట్ల నాణ్యత విషయంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్న సీఎం మట్టిలో మాణిక్యాలను వెలికితీసి మెరుగైన శిక్షణ అందించేందుకు దేశంలో బెస్ట్ కోచ్‌లను నియమించాలన్నారు.ఖేలో ఇండియా గేమ్స్‌లో భాగంగా హుస్సేన్‌సాగర్‌లో నిర్వహించే వాటర్ స్పోర్ట్స్ ఈసారి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఇక్కడ కయాకింగ్, రోయింగ్, కానోయింగ్ వంటి విభాగాలను నిర్వహించనున్నారు. గ్రామీణ క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశంతో వివిధ జిల్లాల్లో ఒక్కో క్రీడను నిర్వహించడానికి ఆయా జిల్లాలను ఎంపిక చేశారు. హనుమకొండలో అథ్లెటిక్స్, మహబూబ్‌నగర్‌లో కబడ్డీ, నిజామాబాద్‌లో టేబుల్ టెన్నిస్, కరీంనగర్‌లో జూడో, ఖమ్మంలో ఆర్చరీ పోటీలను నిర్వహిస్తారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి, సరూర్‌నగర్, జేఎన్టీయూ, సికింద్రాబాద్ ఇండోర్, ఎల్బీనగర్, యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియాల్లో మిగతా క్రీడలను నిర్వహించేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు.

భారత్‌పై మరోసారి వాణిజ్య కొరడా

మొదటిపేజీ తరువాయి - భారత ఎగుమతులపై కొత్తగా భారీ సుంకాలు (టారిఫ్‌లు) విధించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సర్కారు సిద్ధమవుతోంది. పరిశ్రమలకు సబ్సిడీలు ఇస్తూ అమెరికా సంస్థలను దెబ్బతీస్తున్నారనే ఆరోపణలతో భారత్ సహా పలు దేశాలపై పన్నుల బాదుడుకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు వాల్‌స్ట్రీట్ జర్నల్ కీలక కథనాన్ని ప్రచురించింది.చైనా, భారత్, జపాన్, దక్షిణ కొరియా, ఐరోపా సమాఖ్య (ఈయూ) వంటి ప్రధాన దేశాలను లక్ష్యంగా చేసుకుని ఈ కొత్త సుంకాలను ప్రతిపాదించారు. విదేశీ ప్రభుత్వాలు ఇచ్చే పారిశ్రామిక రాయితీలపై అమెరికా వాణిజ్య ప్రతినిధి (యూఎస్‌టీఆర్) జేమీసన్ గ్రీర్ గత కొన్ని నెలలుగా జరిపిన విచారణ నివేదిక త్వరలోనే విడుదల కానుంది. రాయితీలు, ప్రభుత్వ ప్రోత్సాహకాల కారణంగా ఆయా దేశాల్లో మితిమీరిన ఉత్పత్తి జరుగుతోందని, తక్కువ ధరకు వస్తువులను సరఫరా చేస్తూ అమెరికా సంస్థల మనుగడను దెబ్బతీస్తున్నారని గ్రీర్ పేర్కొన్నారు.1974 నాటి వాణిజ్య చట్టంలోని 'సెక్షన్ 301' కింద మార్చి 11న యూఎస్‌టీఆర్ ఈ విచారణ చేపట్టింది. తాజా నిర్ణయంతో అమెరికాకు ఎగుమతయ్యే అత్యధిక ఉత్పత్తులపై సుంకాల భారం పడనుంది. అయితే ఉక్కు, అల్యూమినియం, వాహన రంగాలు ఇప్పటికే ప్రత్యేక జాతీయ భద్రతా నిబంధనల కింద పన్నుల పరిధిలో ఉండటంతో, వాటిని దీని నుంచి మినహాయించే అవకాశముంది.తుది పన్ను శాతాలపై ఇంకా పూర్తి స్పష్టత రాలేదు. అయితే 2025 నాటి సుంకాలను మళ్లీ అమలు చేయాలని ట్రంప్ బృందం యోచిస్తోంది. జులైలో విదేశీ సరఫరా గొలుసులపై విధించిన 10 నుంచి 12.5 శాతం సుంకాలకు ఇవి అదనంగా చేరనున్నాయి.మరోవైపు భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు నడుస్తున్నాయి. బంగ్లాదేశ్, వియత్నాం, కాంబోడియా వంటి పోటీ దేశాల కంటే తమ వస్తువులపై తక్కువ సుంకాలు ఉండాలని భారత్ కోరుతోంది. ఇలాంటి సమయంలో అమెరికా తాజా చర్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

స్కూల్ ఎడ్యుకేషన్‌లో ఇంటర్ విలీనంపై ఏకపక్ష నిర్ణయాలు వద్దు

మొదటిపేజీ తరువాయి - కీలక అంశాలపై నిర్ణయం తీసుకునే ముందు తల్లిదండ్రులు, జూనియర్ కాలేజీలు, పాఠశాల యాజమాన్యాలు, విద్యావేత్తలతో సమగ్ర చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేసిన తర్వాతే ప్రభుత్వం ఎలాంటి అడుగైనా వేయాలన్నారు.ఇంటర్మీడియట్ బోర్డును స్కూల్ ఎడ్యుకేషన్‌లో విలీనం చేసే ప్రతిపాదనను తాము అంగీకరించబోమని స్పష్టం చేశారు. అలాగే, విద్యారంగానికి సంబంధించిన ఇలాంటి కీలక నిర్ణయాలను ఏకపక్షంగా తీసుకోవడం సరికాదని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రక్రియపై స్పష్టత కొరవడిందని చెబుతూ... "స్కూల్ విద్యలో ఇంటర్‌ను విలీనం చేస్తారా? లేక ఇంటర్ విద్యలో పాఠశాల విద్యను కలుపుతారా? అన్న దానిపై స్పష్టత ఇవ్వాలని అన్నారు. 9, 10, 11, 12 తరగతుల విధానం వస్తే తల్లిదండ్రులపై మరింత భారం పడుతుందని చెప్పారు. ఇప్పటికే ఇంటర్ విద్య కోసం రూ. 3 లక్షల నుంచి రూ. 4 లక్షల వరకు ఖర్చు చేస్తున్న తల్లిదండ్రులపై మరింత ఆర్థిక భారం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.మరోవైపు, రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులు, నిధుల విడుదలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఆమె తప్పుబట్టారు. కేంద్రం నుంచి కరవు సహాయం తీసుకురావడంలో రాష్ట్ర బీజేపీ ఎంపీలు విఫలమయ్యారని విమర్శించారు. కరవు ప్రభావిత మండలాలపై ప్రభుత్వం మరోసారి సర్వే నిర్వహించాలని, రైతులకు పంటల ధరలపై పూర్తి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి 1 టీఎంసీ నీళ్లు తేవాలి

మొదటిపేజీ తరువాయి - గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తుంగభద్ర నుంచి నీటి సరఫరా నిలిచిపోవడంతో ఆర్డీఎస్ ఆనకట్టలో నీటి నిల్వలు పూర్తిగా అడుగంటిపోయాయని శ్రీనివాస్ గౌడ్ వివరించారు. పంటలు చేతికొచ్చే సమయంలో నీటి విడుదల ఆగడంతో జోగులాంబ గద్వాల జిల్లాలోని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఆర్డీఎస్ పరిధిలోని 12 నుంచి 22వ డిస్ట్రిబ్యూటరీ గ్రావిటీ కెనాల్స్ కింద సాగవుతున్న సుమారు 10 వేల ఎకరాలకు చివరి తడులు అందడం లేదన్నారు. అలాగే తుమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ పరిధిలోని మరో 10 వేల ఎకరాలకు కూడా సాగునీరు అందక మొత్తం 20 వేల ఎకరాల్లో పంటలు ఎండిపోయే ప్రమాదం ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.చేతికొచ్చిన పంటలు దెబ్బతినకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంటనే ఈ అంశంపై దృష్టి సారించాలని కోరారు. కర్ణాటక ప్రభుత్వంతో తక్షణమే సంప్రదింపులు జరిపి, తుంగభద్ర నుంచి రావాల్సిన నీటిని విడుదల చేయించేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

"మేం బిచ్చగాళ్లం కాదు"

మొదటిపేజీ తరువాయి - ప్రకటించడంపై కాంగ్రెస్ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఒకవైపు చర్చలు జరుపుతూ మరోవైపు అభ్యర్థులను ప్రకటించడం ఏంటని ప్రశ్నించింది. 'మేమేమైనా బిచ్చగాళ్లమా' అంటూ కాంగ్రెస్ నేతలు ఘాటుగా స్పందించారు. ఉత్తరప్రదేశ్‌లో మొత్తం 403 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. వీటిలో 130 సీట్లు కేటాయించాలని కాంగ్రెస్ కోరుతున్నట్లు సమాచారం. అయితే 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ కేవలం రెండు స్థానాల్లోనే విజయం సాధించింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌కు అదనంగా 24 సీట్లు కలిపి మొత్తం 26 స్థానాలు ఇవ్వాలని ప్రాథమిక చర్చల్లో ప్రతిపాదించినట్లు ఎస్పీ ప్రధాన కార్యదర్శి రామ్ గోపాల్ యాదవ్ తెలిపారు. ఈ నేపథ్యంలో మంగళవారం కాంగ్రెస్, ఎస్పీ మధ్య రెండో విడత చర్చలు జరిగాయి. ఈ సమావేశం ముగిసిన కొన్ని గంటల్లోనే ఎస్పీ ఐదుగురు అభ్యర్థులతో జాబితా విడుదల చేసింది. వాటిలో నాలుగింటిలో ముస్లిం, దళిత ఓటర్లు ఉన్నారు.ఉత్తర్‌ప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాల ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ రాజేంద్ర పాల్ గౌతమ్ ఈ విషయంపై స్పందించారు. చర్చలు పూర్తయ్యే వరకు ఎస్పీ వేచి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలోనూ ఇలాంటి పరిణామాలే చోటుచేసుకున్నాయని గుర్తుచేశారు. అప్పట్లో కొన్ని స్థానాల్లో అభ్యర్థులను ఉపసంహరించుకున్నారని చెప్పారు. ఈసారి కూడా అంతా సవ్యంగా సాగుతుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా కాంగ్రెస్‌కు 26 స్థానాలు కేటాయించామని ఎస్పీ నేతలు చేసిన వ్యాఖ్యలతో తాము ఏకీభవించడం లేదని గౌతమ్ స్పష్టం చేశారు. అయినప్పటికీ ఇరు పార్టీల మధ్య చర్చలు సామరస్యంగా సాగాయని తెలిపారు. మొత్తం 403 స్థానాలపై చర్చిస్తున్నామని, చాలా స్థానాల విషయంలో ఇప్పటికే చర్చలు పూర్తయ్యాయని చెప్పారు. మిగిలిన స్థానాలపై తదుపరి సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.ఎస్పీ అభ్యర్థుల జాబితాపై ఉత్తర్‌ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇమ్రాన్ మసూద్ తీవ్రంగా స్పందించారు. 'అసలు వారి ప్రవర్తన ఏంటో అర్థం కావడం లేదు. మేం బిచ్చగాళ్లలా కనిపిస్తున్నామా మేమెవరినీ

కొత్తగూడెం పాల్వంచ పట్టణ లలో విస్తృతంగా పర్యటించిన

గృహ నిర్మాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





భద్రాద్రి జిల్లా నవంబర్ 25(తొలి వార్త) రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొత్తగూడెం నియోజకవర్గంలోని కొత్తగూడెం హనుమాన్ బస్తీలోని ఎస్.కె.టి అపార్ట్మెంట్లో మధువన్ గ్రూప్స్ యజమాని కాకొల్లు నాగేశ్వరరావు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని మంత్రి నూతన దంపతులను ఆశీర్వదించారు. పాల్వంచలో ఇటీవల మరణించిన కేటీపీఎస్ ఎకౌంట్స్ ఆఫీసర్ లెనిన్ కృష్ణ ప్రసాద్,కుటుంబ, సభ్యులను, పరామర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న జిల్లా డిసిఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆయనతోపాటు, కార్పొరేటర్లు పలువురు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు,

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి

ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి వినతి పత్రం అందజేసిన

ఆదివాసీ సంఘాల జేఏసీ ఐక్య వేదిక నాయకులు



భద్రాచలం, నవంబర్ 25 (తొలి వార్త) తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార మరియు ప్రజాసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భద్రాచలం పర్యటనకు విచ్చేసిన సందర్భంగా భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో భద్రాచలం ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆదివాసీ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి, వినతి పత్రం అందజేసిన ఆదివాసి జేఏసీ ఐక్యవేదిక నాయకులు ఈ సందర్భంగా ప్రధానంగా భద్రాచలం రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 15/బీ లో ఉన్న 1.55 ఎకరాల భూమిని స్వాతంత్ర్య సమరయోధులు, ఆదివాసీ యోధులు భగవాన్ బిర్సా ముండా, కోయ బెబ్బులి సోయం గంగులు విగ్రహాల ప్రతిష్ఠాపనలి కోసం కేటాయించాలని కోరారు.అలాగే, ఇటీవల హత్యకు గురైన తెల్లం శరత్ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున 5 ఎకరాల భూమి, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలనిలి విజ్ఞప్తి చేశారు. భద్రాచలం పట్టణ సమగ్ర అభివృద్ధికి, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల విస్తరణకు కీలకమైన 100 అడుగుల మాస్టర్ ప్లాన్ రహదారి నిర్మాణ ప్రతిపాదనను ఆదివాసీ సంఘాల నాయకులు స్వాగతించారు. ఈ రహదారి నిర్మాణం పట్టణ అభివృద్ధికి, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెల్లం రమణయ్య, కుంజా ధర్మారావు, గుండు శరత్, కుంజా శ్రీనివాసరావు, వీసాల కృష్ణయ్య, కొండ్రు వీరస్వామి, గొంది బాలయ్య,కుంజా సంతోష్, జగ్గ పుల్లయ్య, పాయం సత్యనారాయణ, కోర్సా చినబాబుదొర, కొండ్రు సుధారాణి, శీలం దుర్గ, నిట్టా రాజు, పూజారి కొండలరావు, పిట్టల బేబీరాణి, తెల్లం రఘు, కోర్సా రవి తదితర ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అన్ని దానాలలో అన్నదానం మహాదానం

అయ్యప్ప భక్తులకు అన్నప్రసాద వితరణ చేసిన చైర్మన్ పావని రమేష్ గౌడ్





చౌటుప్పల్,నవంబర్ 25(తొలివార్త): అన్ని దానాలలో అన్నదానం మహాదానమని,అన్నదానం ఒక పవిత్ర సమర్పణమని చౌటుప్పల్ పురపాలక చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు.శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం అయ్యప్ప భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.తమ కూతురు పుట్టినరోజు సందర్భంగా చైర్మన్ పావని రమేష్ గౌడ్ దంపతులు అయ్యప్ప దీక్షాపరులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనడం ఆనవాయితీగా వస్తుందని,ఈ సేవా కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందం,సంతోషాన్ని కలిగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,దేవస్థాన వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి,దాచేపల్లి ప్రకాష్,మాజీ దేవాలయ కమిటీ అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి,దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి తూర్పాటి శంకర్ గురుస్వామి,మాజీ ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు,ఆంజనేయులు గురుస్వామి,బిక్షు నాయక్ గురుస్వామి,కంచరకుంట్ల వెంకటరెడ్డి గురుస్వామి,మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్,మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి కన్నె స్వామి,స్థానిక కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్,కౌన్సిలర్లు పాక చిరంజీవి,చింతల ఉమా మహేశ్వరి,పెద్దగోని రమేష్ గౌడ్ గురుస్వామి,బొడిగె బాలకృష్ణ గౌడ్ స్వామి,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి కన్నె స్వామి,పస్తం గంగారాములు,ఎస్.కె జానీ బాబు,మార్కెట్ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ గురుస్వామి,తాడూరు పరమేష్ గురుస్వామి,చింతల బాలకృష్ణారెడ్డి,సుక్క సుదర్శన్ గురుస్వామి,వీరమల్ల సత్తయ్య గౌడ్,అమృతం అశోక్ గురుస్వామి,మునుకుంట్ల శేఖర్ స్వామి,చింతకింది గణేష్ గౌడ్ స్వామి,మొగుదాల వెంకటేష్ గౌడ్,డాకోజీ అజయ్,శివ స్వామి,దర్శన స్వామి,బొడ్డు రాజేందర్ రెడ్డి, బొబ్బిళ్ళ సామ్రాట్ గురుస్వామి,కేతరాజు మహేష్ స్వామి,బాలగోని మల్లేష్ గురుస్వామి,బాలగోని రాము స్వామి,బాలగోని లక్ష్మణ స్వామి,ఓర్సు రాజు స్వామి,సోను నాయక్ స్వామి,విక్రమ్ స్వామి,ఇమ్మడి ఈశ్వర్ స్వామి,మున్సిపల్ రేణు కుమార్,హనుమాన్ ప్రసాద్ తదితర అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

మోడల్ ఏఐ పోలీస్ స్టేషన్‌గా పంజాగుట్ట పీఎస్..

సమస్య నోటితో చెబితే ఫిర్యాదు కాపీ రెడీ!

పోలీసింగ్‌లో సరికొత్త విప్లవం.. అందుబాటులోకి ఏఐ ఆధారిత ఫిర్యాదుల వ్యవస్థ

పంజాగుట్ట పీఎస్‌ను సందర్శించిన డీజీపీ సీవీ ఆనంద్, సీపీ మహేశ్ భగవత్

టెక్నాలజీతో పోలీస్ సేవలు మరింత వేగవంతమవుతాయన్న సీవీ ఆనంద్



టెక్నాలజీ సాయంతో పోలీస్ సేవలను మరింత వేగవంతం, పారదర్శకం చేసే దిశగా తెలంగాణ పోలీస్ శాఖ కీలక ముందడుగు వేసింది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌ను 'మోడల్ ఏఐ పోలీస్ స్టేషన్'గా ఎంపిక చేసింది. ఈ పోలీస్ స్టేషన్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత వ్యవస్థల పనితీరును రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో ఆయన వెంట అడిషనల్ డీజీపీ అకున్ సబర్వాల్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ మహేశ్ భగవత్ ఉన్నారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ... ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా పోలీస్ సేవల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని తెలిపారు. పైలట్ ప్రాజెక్టుగా తొలిసారిగా పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఏఐ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. ఇకపై బాధితులు పోలీస్ అధికారుల కోసం గంటల తరబడి స్టేషన్‌లో ఎదురుచూడాల్సిన అవసరం లేదని చెప్పారు. ఫిర్యాదుదారులు ఏఐ యంత్రం ముందు నిలబడి తమ సమస్యను నోటితో వివరిస్తే చాలని, ఆ యంత్రమే బాధితులు చెప్పిన వివరాలతో ఫిర్యాదు కాపీని స్వయంగా రూపొందిస్తుందని వివరించారు. ఆ తర్వాత ఆటోమేటిక్‌గా సంబంధిత పోలీస్ అధికారులకు ఆ ఫిర్యాదు చేరుతుందని డీజీపీ తెలిపారు. ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకోవడం ద్వారా ప్రజలకు పోలీస్ సేవలను సత్వరమే చేరవేయవచ్చని, బాధితుల నుంచి వచ్చే సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ సరికొత్త విధానం ఎంతగానో దోహదపడుతుందని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

గుగులోత్ కృష్ణవేణిపై దాడికి పాల్పడిన సీతారాంపై కఠిన చర్యలు తీసుకోవాలి

సేవాలాల్ సేన దిశా సభ్యులు బంజారా మహిళ నాయకురాలు డిమాండ్



భద్రాద్రి జిల్లా నవంబర్ 25 (తొలి వార్త) పాల్వంచ 38వ డివిజన్ పరిధిలో నివసిస్తున్న లంబాడ బంజారా మహిళ గుగులోత్ కృష్ణవేణి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, బుధవారం బంజారా మహిళ నాయకురాలు, మరియు జిల్లా దిశా కమిటీ సభ్యులు, సేవాలాల్ సేన సభ్యులు, లంబాడా హక్కుల పోరాట సమితి నాయకులు పాల్వంచలోని కృష్ణవేణి నివాసానికి వెళ్లి, వారు పరామర్శించారు. ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని, బాధితురాలికి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా మహిళా నాయకురాలు,మాట్లాడుతూ,మహిళపై దాడి చేసి జుట్టు పట్టి కొట్టి,చున్నీ లాగి అవమానించారంటూ బాధితురాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో, ఈ ఘటనపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి మోకాళ్ల సీతారాంపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను, లంబాడ హక్కుల పోరాట సమితి మహిళ నాయకురాలు, డిమాండ్ చేశారు.ఒక మహిళ ఆత్మగౌరవానికి భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, మహిళలపై దాడులకు పాల్పడేవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బాధితురాలి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయకుండా, సాక్షుల వాంగ్మూలాలు మరియు అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి న్యాయం చేయాలని పోలీస్ శాఖను కోరారు.మహిళల ఆత్మగౌరవం విషయంలో బంజారా సమాజం మౌనంగా ఉండదు. ఒక మహిళకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించడం మా హక్కు, ఆమెకు న్యాయం జరిగేలా పోరాడటం మా బాధ్యత. బంజారా మహిళల ఐక్యతను, ఆత్మగౌరవాన్ని తక్కువగా అంచనా వేయవద్దని, ఈ ఘటనపై జిల్లా పోలీసు అధికారులు తక్షణమే స్పందించి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో చేస్తున్నాం.లంబాడా హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్సేవాలాల్ సేన,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దిశా, కమిటీ,సభ్యులు, పరామర్శించిన నాయకులు:బట్టు మంజుల సేవాలాల్ సేన జిల్లా మహిళా అధ్యక్షురాలు.ధర్మసోత్ సుజాత ఎల్ హెచ్ పి ఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు.ఇస్లావత్ కుమార్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా జనరల్ సెక్రటరీ,ధరావత్ మంజుల.హలావత్ శారద. జిల్లా దిశా కమిటీ,సభ్యురాలు ,హారిక ,రజిని, మదీనా, ముష్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

నూతన వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించిన

ఎమ్మెల్యే,ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు





భద్రాద్రి జిల్లా నవంబర్ 25 (తొలి వార్త) అశ్వాపురం మండల పరిధిలోని తుర్రంవారిగూడెం గ్రామంలో రూ.30 లక్షల నిధులతో నిర్మించిన నూతన వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు పాల్గొని వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి పనులను చేపడుతోందన్నారు. నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణంతో తుర్రంవారిగూడెం గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం మరింత మెరుగుపడుతుందని తెలిపారు.గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు తన వంతు కృషి ఎల్లప్పుడూ కొనసాగిస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ముత్యాలరావు, డిప్యూటీ తహసీల్దార్ సమ్మయ్య, ఆర్డబ్ల్యూఎస్, డి.ఈ. శ్రీనివాసరావు,ఏ.ఈ కిషోర్, పంచాయతీ సెక్రటరీలు యాకూబ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి రమేష్ బాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి బిక్షయ్య,జిల్లా సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, వరలక్ష్మి కన్స్ట్రక్షన్ అధినేత వేములపల్లి రమేష్, బూర్గంపాడు ఏఎంసి వైస్ చైర్మన్ కాక రాములు బూరెడ్డి వెంకటరెడ్డి, డైరెక్టర్ ధరావత్ లలిత, గ్రామపంచాయతీల సర్పంచులు కుంజా జాను, ఎట్టి నరేష్ సబ్మా పిచ్చయ్య,ఏనిక ఉషారాణి,కోర్సా కృష్ణ,ఉపసర్పంచ్ హర్సా నాయక్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఏనిక రవి బాబు మోసేన్, బొజ్జా కృష్ణ, సొందే రమేష్,తెల్లం నాగరాజు తెల్లం వెంకటేశ్వర్లు, రావులపల్లి నరసింహారావు, జీనుగు రాము, గొర్రెముచ్చు ఏకాంబరం గొల్లపల్లి నరేష్ వేముల విజయ్,కోలా శశికాంత్, కంటెం నవీన్ వార్డు సభ్యులు, నాయకులు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సీతారామ కెనాల్ ద్వారా కృష్ణ సాగర్ చెరువు కి సాగునీరు అందించాలి...

జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలి...

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన

పంచాయతీల సర్పంచ్లు పూనెం సురేంద్ర తాటి వాణి, జర్నలిస్టు సంఘాలు





భద్రాద్రి జిల్లా నవంబర్ 25 (తొలి వార్త) బూర్గంపాడు మండలంలో బుధవారం రాష్ట్ర రెవిన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మొరంపల్లి బంజార్ గ్రామంలో ప్రైవేట్ కార్యక్రమం లో భాగంగా ముసలమడుగు మరియు కృష్ణసాగర్ గ్రామపంచాయతీల రైతుల వ్యవసాయ, సాగునీటి కొరకు సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ ద్వారా చెరువులోకి నీళ్లు పంపితే రైతులు రెండు పంటలు పండించే అవకాశం ఉన్నందున ఉమ్మడి ముసలమడుగు మరియు కృష్ణసాగర్,గ్రామపంచాయతీలలో సంబంధించిన సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ ద్వారా కృష్ణ సాగర్ చెరువులోకి నీళ్లు నింపుట గురించి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు హౌసింగ్ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి మరియు పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి వినతి పత్రం అందజేసిన కృష్ణసాగర్ ముసలమడుగు గ్రామ పంచాయతీల సర్పంచ్, లు పూనెం సురేంద్ర మరియు తాటి వాణి రైతుల పక్షాన మంత్రి కి వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా బూర్గంపాడు మండలంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇంద్రమ్మ ఇల్లు ఇంటి స్థలంతో పాటు హెల్త్ కార్డు అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో వైద్య సదుపాయాలు కల్పించే విధంగా ప్రజా ప్రభుత్వం చొరవ తీసుకొని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కి బుధవారం నాడు జర్నలిస్టు,లు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా నాయకులు గాదే కేశవరెడ్డి, వరలక్ష్మి కన్స్ట్రక్షన్ అధినేత వేములపల్లి రమేష్, బూర్గంపాడు మండల నాయకులు బట్ట విజయ గాంధీ, సుధాకర్ రెడ్డి సర్పంచ్, కిషోర్ శివరాం నాయక్, మరియు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రూ.25 లక్షలతో నిర్మించిన వేపలగడ్డ గ్రామ పంచాయతీ నూతన భవనం ప్రారంభించిన

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే చైర్మన్

పాయం వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్ అంకిత్





భద్రాద్రి జిల్లా నవంబర్ 25(తొలి వార్త) బూర్గంపాడు మండలం పరిధిలోని వేపలగడ్డ గ్రామంలో బుధవారం రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు, వారు కలిసి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు గ్రామ పంచాయతీ భవనాలు కీలక పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావడంతో పాటు, గ్రామ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు నూతన పంచాయతీ భవనం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు.గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతూ, గ్రామీణ ప్రాంతాలను మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. తెలిపారు.ఈ కార్యక్రమంలో వేపల్లెగడ్డ సర్పంచ్ బోల్లి నిరోషా ఉపసర్పంచ్ బోర్ర రాములమ్మ ఎమ్మెల్యేలు కోరం కనకయ్య,జారే,ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ డిసిసి కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, సబ్ కలెక్టర్, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ జెడ్పిటిసి బట్ట విజయ గాంధీ, సుధాకర్ రెడ్డి, సంబంధిత అధికారులు, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు,జిల్లా నాయకులు గాదె కేశవరెడ్డి, వరలక్ష్మి కన్స్ట్రక్షన్ అధినేత వేములపల్లి రమేష్, పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రాములోరి అభివృద్ధికి రూ.300 కోట్లతో ఆలయాన్ని శాశ్వత రాతి కట్టడాలతో అద్భుతంగా తీర్చిదిద్దుతాం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యేలు

పాయం వెంకటేశ్వర్లు డాక్టర్ తెల్లం వెంకట్రావు





భద్రాద్రి జిల్లా నవంబర్ 25 (తొలి వార్త) భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. రాబోయే గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం రామాలయ అభివృద్ధి పనులను పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపడుతోందని పేర్కొన్నారు.ఆలయ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మంత్రి పొంగులేటి,శ్రీనివాసరెడ్డి,ఆదేశించడం,అభినందనీయమని తెలిపారు. భక్తుల చిరకాల ఆకాంక్షలకు అనుగుణంగా భద్రాద్రి రామాలయాన్ని శాశ్వత రాతి కట్టడాలతో అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. ఈ అభివృద్ధి పనుల కోసం సుమారు రూ.300 కోట్ల నిధులు కేటాయించడం భద్రాద్రి ఆలయ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమన్నారు. పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా కార్మికులు, సాంకేతిక సిబ్బందిని పెంచి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించినట్లు తెలిపారు.ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని బాసర నుంచి భద్రాచలం వరకు పుణ్యక్షేత్రాల అభివృద్ధికి రూ.1,100 కోట్లకు పైగా నిధులు కేటాయించడం హర్షణీయమన్నారు.అదేవిధంగా భద్రాచలం నూతన మార్కెట్‌లో రూ.కోటి వ్యయంతో గిరిజన బహుళ ప్రయోజన మార్కెట్ కేంద్రం నిర్మాణానికి శ్రీకారం చుట్టడం గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. రంగనాయకుల గుట్ట వద్ద రూ.5.45 కోట్ల వ్యయంతో తాగునీటి వసతి, బోర్‌వెల్స్, పైప్‌లైన్లు, శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం ద్వారా భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. భద్రాచలం రామాలయాన్ని ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయడంతో పాటు గిరిజన ప్రాంతాల అభ్యున్నతికి, భద్రాచలం పవిత్ర భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ కోరం కనకయ్య జిల్లా డీసీసీబీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, భద్రాచలం సర్పంచ్ మేజర్ గ్రామపంచాయతీ పూనెం కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా గుడి ఎదురుగా అక్రమంగా నిర్మించిన గోశాలను వెంటనే తొలగించాలి

ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ డిమాండ్



భద్రాద్రి జిల్లా నవంబర్ 25(తొలి వార్త) కొత్తగూడెం పట్టణంలో ఫ్యూన్ బస్తి సాయిబాబా గుడి ఎదురుగా అక్రమంగా నిర్మించిన పశువుల గోశాలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ, బుధవారం తహసిల్దార్ పుల్లయ్య మరియు మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ విజయనంద్ లకు, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఆధ్వర్యంలో వినతి పత్రాల అందజేత!ఇదివరకే కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కి, కొత్తగూడెం మేయర్ శ్రీ మూడ్ గణేష్ కి, కొత్తగూడెం ఆర్ డి ఓ, మధు కి వినతి పత్రాల అందజేత!కొత్తగూడెం ఫైర్ స్టేషన్ ఎదురుగా రోడ్డు పక్కన గల(ఫ్యూన్ బస్తి) సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న కాళీ స్థలంలో అక్రమంగా అనాగరికంగా అరాచకంగా పాపారావు అనే ఒక అగ్రకుల దురహంకారి తన స్వప్రయోజనం కోసం గోశాలను నిర్మించడం జరిగిందని, దాని పక్కనే మసీదు,ఆ పక్కనే ఒక చర్చి, చుట్టూ జనావాసాలు, ఉండడంవల్ల ఇది అందరికీ ఇబ్బందికరంగా మారిందని, ఆవుల మూత్ర విసర్జన, పేద లాంటి వ్యర్థ పదార్థాల దుర్వాసన భరించలేకుండా ఉందని, అంతేకాకుండా ఈ సాయిబాబా గుడికి ఈ గోశాలకు మధ్యలో రోడ్డు ఉండడం వలన, వాహనదారులకు కూడా చాలా ఇబ్బంది జరుగుతున్నదని, సాయిబాబా గుడికి వచ్చే భక్తులకు కూడా ఇబ్బంది జరుగుతుందనిఈ దురాక్రమణ దురహంకారి క్రమేనా ఈ గోశాలను వ్యాపారాత్మకంగా మార్చబోతున్నాడని ప్రజాస్వామిక పద్ధతిలో ఈ గోశాలను తొలగించకపోతే, అతనికి తగిన విధంగా బుద్ధి చెబుతామని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కవి సినీగీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్,మరియు గోశాల బాధితుల సంఘం ఉద్ఘాటించారు.25 11 2026 నాడు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మరియు గోశాల బాధితుల సంఘం తరపున కొత్తగూడెం తహసిల్దార్ పుల్లయ్య కి మరియు ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ విజయ ఆనంద్ కి వినతి పత్రాలు సమర్పించారు.ఆచార్య డాక్టర్ మద్దెల మాట్లాడుతూ,లౌకిక తత్వం గల భారతదేశ రాజ్యాంగ విధానంలో ఒక మతం ఇంకొక మతాన్ని గాని ప్రజలను గాని ఇబ్బంది పెట్టకూడదని,కాబట్టి ఈ సున్నితమైన అంశాన్ని, హింసకాండ కు పోనీయకుండా గౌరవ ఎమ్మెల్యే శ్రీకూనంనేని మేయర్ శ్రీ మూడ్ గణేష్, ఆర్డీవో మధు తహసిల్దార్ పుల్లయ్య మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి సుజాత వెంటనే స్పందించి ఆ గోశాలను తీసివేయాలని లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం కాకుండా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ వినతి పత్రం అందజేసిన వారిలో ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తో పాటు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి అంతోటి పాల్,గోశాల బాధితుల సంఘం తరపున అల్లి హనుమంతు అల్లిశంకర్ అల్లి రాఘవులు మద్దెల వెంకటయ్య పి కోటేశ్వరరావు ఉల్లోజు వెంకట్ ఎండి అస్లాం ఎండి గౌస్ ఎండి ఆలీముఫిన్, రషీద్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, లింగయ్య ,బాచి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

17వ వార్డులో ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ

పాల్గొన్న కౌన్సిలర్ ఉమామహేశ్వరి సాయిలు



చౌటుప్పల్,నవంబర్ 25 (తొలివార్త): చౌటుప్పల్ పురపాలక సంఘం 17వ వార్డులో కోట్ల పారిజాత సాయికిరణ్ దంపతులకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇల్లుకు మంగళవారం భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి సాయిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,చౌటుప్పల్ పురపాలక సంఘం చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ల సహకారంతో ఇందిరమ్మ ఇల్లు రావడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాన్య మానవుడు ఇల్లు లేకుండా ఉండకూడదనే సంకల్పంతో పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేపిస్తున్న గొప్ప వ్యక్తి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారని కొనియాడారు.ఆయన నాయకత్వంలో మునుగోడు నియోజకవర్గంతో పాటు చౌటుప్పల్ మున్సిపల్ అభివృద్ధి చెందుతుందని,17వ వార్డులో ప్రతి ఒక్క సమస్యను మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ సహకారంతో పరిష్కరించి అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమల్ల సత్తయ్య గౌడ్,17వ వార్డు మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ముత్యాల మహాలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలి

సంవిధాన్ రక్షక్ ర్యాలీని విజయవంతం చేయాలి..

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిలుపు



భువనగిరి, నవంబర్ 25 (తొలి వార్త) యాదాద్రి భువనగిరి జిల్లా భారత రాజ్యాంగం దేశ ప్రజలకు కల్పించిన హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు గురువారం హైదరాబాద్‌లో నిర్వహించనున్న సంవిధాన్ రక్షక్ ర్యాలీని విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం భువనగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయం కల్పించిందని పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన ఈ విలువలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు రాజ్యాంగ స్ఫూర్తికి, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉన్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం అందినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ అనేది కేవలం రాజకీయ పార్టీలకు సంబంధించిన అంశం మాత్రమే కాదని, దేశ భవిష్యత్తు, ప్రజాస్వామ్య మనుగడకు సంబంధించిన కీలకమైన బాధ్యత అని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆశయాలు, ప్రజాస్వామ్య విలువలు, లౌకికవాద స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ లక్ష్యంతో చేపట్టిన సంవిధాన్ రక్షక్ ఉద్యమానికి ప్రజలు, మేధావులు, యువత, ప్రజాస్వామ్యవాదులు మద్దతుగా నిలవాలని కోరారు. హైదరాబాద్‌లో నిర్వహించనున్న సంవిధాన్ రక్షక్ ర్యాలీని విజయవంతం చేసేందుకు భువనగిరి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొనాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భువనగిరి నియోజకవర్గ సమన్వయకర్త నమ్మిండ్ల శ్రీనివాస్, ఆలేరు నియోజకవర్గ సమన్వయకర్త కొండేటి మల్లయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, పక్కిర్ కొండల్ రెడ్డి, జీలుగు సతీష్ పవన్, ఆత్మ కమిటీ చైర్మన్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు ఉక్కుపాదం.. పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్



వలిగొండ, నవంబర్ 25 (తొలి వార్త) యాదాద్రి భువనగిరి జిల్లాలో నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టడంతో పాటు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం భువనగిరిలోని జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన కేసుల వివరాలను పోలీస్ స్టేషన్ల వారీగా సమీక్షించారు. ముఖ్యంగా తీవ్రమైన దాడులు, అత్యాచారాలు, చిన్నారులపై లైంగిక నేరాలు, ఎస్సీ, ఎస్టీలపై దాడులు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, దోపిడీలు, పగలు, రాత్రి వేళల్లో ఇళ్లలో జరిగే చోరీలు, అదృశ్యమైన వ్యక్తుల కేసులు, వరకట్న మరణాలు తదితర కేసుల దర్యాప్తు పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. దీర్ఘకాలంగా దర్యాప్తులో ఉన్న కేసులను ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకొని, వాటి పరిష్కారానికి నిర్దిష్ట గడువుతో చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రతి కేసులో నిందితులను గుర్తించడం, నేరానికి సంబంధించిన ఆధారాలను సేకరించడం, సాక్షులను విచారించడం వంటి అంశాల్లో నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. నేరాలకు పాల్పడిన వారికి న్యాయస్థానాల్లో శిక్షలు పడేలా పటిష్టమైన ఆధారాలతో అభియోగ పత్రాలు దాఖలు చేయాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల విషయంలో పోలీసులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, బాధితులకు భరోసా కల్పిస్తూ సత్వర న్యాయం అందేలా దర్యాప్తు నిర్వహించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులకు సంబంధించిన కేసుల్లో చట్టప్రకారం వేగవంతమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు. జిల్లాలో దొంగతనాలు, దోపిడీలను అరికట్టేందుకు రాత్రి వేళల్లో గస్తీని మరింత ముమ్మరం చేయాలని, అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల నుంచి అందే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, బాధితులకు న్యాయం జరిగేలా ప్రతి పోలీసు అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ నేరాల నియంత్రణ, కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసుల పరిష్కారంలో మెరుగైన ఫలితాలు సాధించాలని ఎస్పీ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణ, ఉప పోలీసు కమిషనర్లు మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ నాయుడు, రవీందర్, శిక్షణలో ఉన్న ఉప పోలీసు కమిషనర్లు మనీష్, దీక్షిత, నరేష్, స్వామి, జిల్లాలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, పోలీస్ స్టేషన్ అధికారులైన ఎస్ఐలు, జిల్లా నేర పరిశోధన విభాగం అధికారులు, సాంకేతిక విభాగం సిబ్బంది, ప్రత్యేక నేర నియంత్రణ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు. నేర నియంత్రణే ప్రధాన లక్ష్యంగా, పెండింగ్ కేసుల పరిష్కారమే ప్రాధాన్యంగా ప్రతి పోలీసు అధికారి సమన్వయంతో, అంకితభావంతో పనిచేయాలని ఎస్పీ స్పష్టం చేశారు.

జినుకల రాములమ్మ పార్థివదేహానికి యాదవ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా కమిటీ నివాళులు

మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి



రామన్నపేట, నవంబర్ 25 (తొలి వార్త): యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం నిదానపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ యాదవ జర్నలిస్టు అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి జినుకల శ్రీనివాస్ యాదవ్ మాతృమూర్తి జినుకల రాములమ్మ (90) అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున 2 గంటలకు మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ యాదవ జర్నలిస్టు అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సభ్యులు నిదానపల్లి గ్రామానికి చేరుకుని రాములమ్మ పార్థివదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె మృతిపట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతురాలి కుమారుడు, సీనియర్ జర్నలిస్టు జినుకల శ్రీనివాస్ యాదవ్‌ను పరామర్శించి, కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. తల్లిని కోల్పోవడం తీరని లోటని, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు తమ సంఘం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యాదవ జర్నలిస్టు అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవాధ్యక్షుడు కొదారి వెంకటేష్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు పాక జహంగీర్ యాదవ్, జిల్లా నాయకులు ఎల్లంల వెంకటేష్ యాదవ్, గౌర్ల వైకుంఠం యాదవ్ తదితరులు పాల్గొని జినుకల రాములమ్మకు నివాళులర్పించారు.

సోమ్ల తండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా రాజు



నూతనకల్, నవంబర్ 25 తొలి వార్త తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య ల ఆదేశానుసారం మండల పరిధిలోని సోమ్ల తండ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని బుధవారం ఎన్నుకున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట మల్లారెడ్డి తెలిపారు.గ్రామ శాఖ అధ్యక్షులుగా గుగులోతు రాజు నాయక్ ను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.ఎన్నికైన రాజుకు నియామక పత్రాన్ని అందజేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగులోతు దిపా శంకర్,ఉప సర్పంచ్ జ్యోతి రవీందర్, మండల కాంగ్రెస్ నాయకులు చురకంటి చంద్రారెడ్డి,బంటు బద్రి,గ్రామ కాంగ్రెస్ నాయకులు గుగులోతు కీమా నాయక్, నాగులు నాయక్,మల్యూర్ నాయక్,రవీందర్ నాయక్, రమావత్ చాంప్లా,గుగులోతు రమేష్,శేఖర్,విజయ్ కుమార్, శ్రీను,నాగు,వినోద్,జలంధర్, గుగులోతు మోహన్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సి ఎం ఆర్ఎఫ్)చెక్కులు

అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 25,తొలి వార్త ప్రతి నిధి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (సి ఎం ఆర్ ఎఫ్)ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. రోజు బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సి ఎం ఆర్ ఎఫ్ మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు.జగద్గిరిగుట్ట కు చెందిన నమ నిహారిక గారికి -రూ.22,500/- ప్రగతి నగర్ కు చెందిన ఎస్.కె.పాషా కి - రూ.44,000/- కుత్బుల్లాపూర్ కు చెందిన వాకమేలి శివ సాయి కి - రూ.60,000/-నిజాంపేట్ కు చెందిన రేవతి యతిరాజు కి - రూ.23,000/- బహదురుపల్లి కు చెందిన ముదునూరి శ్యామ్ కుమార్ కి - రూ.43,500/-ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ.ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి రఫియా బేగం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ రఫత్, మధుసూదన్ రెడ్డి, నబీ, కావాలి గోపాల్ మరియు మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

70వ రాష్ట్ర స్థాయి పాఠశాలల బాలుర అండర్ 17 వాలీబాల్ పోటీల ముగింపు వేడుకల్లో పాల్గొన్న

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే,చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు





భద్రాద్రి జిల్లా నవంబర్ 25(తొలి వార్త) చర్ల మండలంలో నిర్వహించిన 70వ రాష్ట్ర స్థాయి పాఠశాలల బాలుర అండర్-17 వాలీబాల్ పోటీల ముగింపు వేడుకల్లో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, కోరెం కనకయ్య జారే ఆదినారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఖమ్మం, వరంగల్ జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌ను నాయకులు వీక్షించారు. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోటీలో ఖమ్మం జట్టు ప్రథమ స్థానాన్ని సాధించగా, వరంగల్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. విజేత ఖమ్మం జట్టుకు, రన్నరప్ వరంగల్ జట్టుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే లు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, జారే ఆదినారాయణ, బహుమతులు, ట్రోఫీలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణ, పట్టుదల, జట్టుగా పనిచేసే నైపుణ్యాలను పెంపొందించేందుకు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు. విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత కల్పిస్తూ యువ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులందరికీ అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, క్రీడా నిర్వాహకులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు సింహద్వారాలు (కమాన్లు)

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 25,తొలి వార్త ప్రతి నిధి. ఈరోజు 126 -- జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని దేవమ్మ బస్తి మరియు పాపిరెడ్డి నగర్ ఎ బ్లాక్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపం సింహద్వారం (కమాన్) ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై సింహద్వారాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ, మన ఆధ్యాత్మిక సంస్కృతి, ఆచార సంప్రదాయాలు, వారసత్వ వైభవాన్ని ప్రతిబింబించడంలో సింహద్వారాలు (కమాన్లు) కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు, ప్రాంతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ఇవి ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, గణేష్ మండపం కమిటీ అధ్యక్షులు అంజయ్య, వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రావు, సంతోష్, ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ చారి, మహేందర్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ రాజేందర్ రెడ్డి, ట్రెజరర్ కుసుమ పరశురాం, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మీనారాయణ, రామమూర్తి, ఆనంద్, ట్రెజరర్ రాములు, అంజిరెడ్డి, మల్లయ్య, బ్రహ్మచారి, రాంప్రసాద్, వేణు కుమార్.కాలనీవాసులు: బసవేశ్వర్ మహేందర్ గౌడ్, శ్యాంసుందర్, సిద్ధి రాంరెడ్డి, వెంకట్రావు, తెరాల శ్రీనివాస్,

స్థానిక నాయకులు:

ఆజాం, శేషిధర్, బ్రహ్మానంద చారి, హనుమంతు, వెంకటేష్, నాగరాజు, సాజిద్ తదితరులు, కాలనీవాసులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ (ఎ ఐ వై ఎఫ్) కుత్బుల్లాపూర్

నియోజక వర్గం పత్రిక ప్రచురణార్థం.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 25,తొలి వార్త ప్రతి నిధి ప్రజాస్వామ్య పరిరక్షణకు. విద్యార్థులకు రాజ్యాంగ అవగాహన. నవంబర్ 26న రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా అన్ని పాఠశాలలలో ఉదయం అసెంబ్లీ సమావేశాలలో విద్యార్థుల చేత రాజ్యాంగ పీఠికను గట్టిగా పఠనం చేయించాలని దాని విలువలను విద్యార్థులకు తెలియ చెప్పాలని మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్. జెమినీ కుమారి కి ఏఐవైఎఫ్ తరఫున మండల యువజన అధ్యక్షులు బోనాల ప్రవీణ్ కుమార్ మరియు కార్యదర్శి కే కీర్తి బాబు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ప్రజాస్వామ్య విలువలను ప్రజాస్వామ్య పరిరక్షణకు, యువత భవిష్యత్తుకై రాజ్యాంగం పై అవగాహనను విద్యార్థి దశలోనే ఉపాధ్యాయులు పిల్లలకు నేర్పించాలని కోరడం జరిగింది

ఏపీలో రసవత్తరంగా పల్లె రాజకీయం తొలి విడతలో సర్పంచ్ పీఠం కోసం సై అంటే సై



ఏపీ తొలి విడత పంచాయతీ ఎన్నికల వేళ రసవత్తరంగా రాజకీయం మారింది. సర్పంచ్ పీఠం దక్కించుకునేందుకు అభ్యర్థులు హోరాహోరీగా తలపడుతున్నారు.తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 10,000ల మందికి పైగా ఓటర్లు ఉన్న పెద్ద పంచాయతీల్లో సర్పంచ్ స్థానాల కోసం పోరు హోరాహోరీగా సాగుతోంది. ఇవి పేరుకు మాత్రమే పెద్ద పంచాయతీలు. వీటిలో జరుగుతున్న పోటీ నగర పంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికలకు ఏమాత్రం తీసిపోని రీతిలో ఉంది. ఈ స్థానాల్లో గెలుపును ప్రధాన పార్టీలన్నీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తు లేకుండా జరుగుతున్నట్లు కనిపించినా పోటీలో నిలబడే వారిని వెనకుండి నడిపించేది ప్రధాన పార్టీలే.మొదటి విడతలో 10,000ల మంది కంటే ఎక్కువ ఓటర్లున్న పెద్ద పంచాయతీలు 55 ఉండగా సర్పంచ్ స్థానాలకు ఒక్కటి మినహా ఎక్కడా ఏకగ్రీవాలు జరగలేదు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన పంచాయతీ (11,627 మంది ఓటర్లు) టీడీపీ మద్దతుదారుకు ఏకగ్రీవమైంది. అన్నమయ్య జిల్లా పీలేరులో 40,000ల మంది ఓటర్లున్నారు. ఈ స్థానంతోపాటు మరో 14 పెద్ద పంచాయతీల్లో టీడీపీ, వైఎస్సార్సీపీ మద్దతుదారుల మధ్య గట్టిపోటీ ఉంది. మరో 19 చోట్ల తెలుగుదేశం మద్దతుదారులు ముందంజలో ఉన్నారు. కొన్ని స్థానాల్లో ప్రధాన పార్టీల మద్దతుదారుల మధ్య గట్టి పోటీ నెలకొంది.కృష్ణా జిల్లా గన్నవరం పంచాయతీలో (18,061 మంది ఓటర్లు) త్రిముఖ పోటీ నెలకొంది. తెలుగుదేశం మద్దతుతో రంగబాబు, వైఎస్సార్సీపీ సానుభూతిపరుడైన మోదుగుమూడి వెంకటేశ్వరరావు పోటీ చేస్తున్నారు. టీడీపీ నాయకుడు తంగిరాల శ్రీనివాస్ రెబల్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. సర్పంచ్ అభ్యర్థిగా రంగబాబు ఎంపికపై స్థానిక టీడీపీ క్యాడర్‌లో అసంతృప్తి ఉంది.శ్రీకాకుళం జిల్లా సోంపేట సర్పంచి స్థానంలో తెలుగుదేశం మద్దతుతో చిత్రాడ శేఖర్, వైఎస్సార్సీపీ అండతో పిట్ట రాజు బరిలో ఉన్నారు. బీజేపీ జిల్లా కార్యదర్శి బీన వంశీ కూడా పోటీ చేస్తున్నారు. టీడీపీ మద్దతుదారుడు ముందంజలో ఉన్నారు.శ్రీసత్యసాయి జిల్లా ముదిగుబ్బలో టీడీపీ మద్దతుతో నారాయణస్వామి, బీజేపీ మద్దతుతో నాగభూషణం, వైఎస్సార్సీపీ సానుభూతిపరుడిగా ఖమర్‌తాజ్ పోటీ చేస్తున్నారు. కూటమి పార్టీల మధ్య ఓట్లు చీలే అవకాశముంది. తూర్పుగోదావరి జిల్లా చాగల్లు సర్పంచి స్థానానికి టీడీపీ అండతో కేతా సాహెబ్, బీజేపీ మద్దతుతో రామకృష్ణ, వైఎస్సార్సీపీ సహకారంతో దుర్గామల్లేశ్వరరావు పోటీ చేస్తున్నారు. కూటమి శ్రేణుల మద్దతు కేతా సాహెబ్‌కే ఉంది.పశ్చిమగోదావరి జిల్లా ఆచంట సర్పంచి స్థానానికి టీడీపీ మద్దతుతో పృధ్వీ, జనసేన సహకారంతో కె. సత్యనారాయణ, వైఎస్సార్సీపీ సానుభూతిపరుడైన పి.సత్యనారాయణ పోటీ చేస్తున్నారు. ఏకగ్రీవంగా తనని ఎన్నుకుంటే గ్రామాభివృద్ధికి రూ.2 కోట్లు ఇస్తామని కొడిదల సత్యనారాయణ ప్రకటించినా చర్చలు ఫలించక పోటీ అనివార్యమైంది.టీడీపీ, వైఎస్సార్సీపీ మద్దతుదారుల మధ్య గట్టిపోటీ : తూర్పుగోదావరి జిల్లా కడియం, ఏలూరు జిల్లా కామవరపుకోట, ప్రగడవరం, నెల్లూరు జిల్లా విజముూరు, పశ్చిమగోదావరి జిల్లా వాసవీ పెనుగొండ, ప్రకాశం జిల్లా సింగరాయకొండ, మార్కాపురం జిల్లా పామూరు, కృష్ణా జిల్లా కేసరపల్లి, కోనసీమ జిల్లా పల్లంకుర్రు, పేరూరు, నందాల జిల్లా శిరివెళ్ల, చాగలమర్రి, అనంతపురం జిల్లా కణేకల్లు సర్పంచి స్థానాలకు టీడీపీ, వైఎస్సార్సీపీ మద్దతుదారుల మధ్య గట్టిపోటీ ఉంది. ఇక్కడ ఎవరు గెలిచినా అతి స్వల్ప మెజారిటీనే.పీలేరు (40,000ల మంది ఓటర్లు) సర్పంచి స్థానానికి టీడీపీ మద్దతుతో రిహానా పర్వీన్, వైఎస్సార్సీపీ అండతో షేక్ ఆరిఫా పోటీ పడుతున్నారు. అనంతపురం జిల్లా కక్కలపల్లి కాలనీ సర్పంచి (12,007 ఓట్లు) స్థానంలో వైఎస్సార్సీపీ మద్దతుతో భార్యాభర్తలిద్దరూ బరిలో నిలిచారు. ఓట్లు మాత్రం తన భార్య రాధకే వేయాలని ధనుంజయ్ యాదవ్ ప్రచారం చేస్తున్నారు. వీరికి మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి మద్దతుంది. టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత మద్దతుతో ఎ.కవిత బరిలో నిలిచారు. ఇక్కడ గట్టి పోటీ ఉంది.వైఎస్సార్సీపీ మద్దతుదారులకు రెబల్స్ షాక్ : విజయనగరం జిల్లా శృంగవరపుకోట (22,000ల మంది ఓటర్లు) సర్పంచి స్థానానికి టీడీపీ మద్దతుతో రమణాజీ, వైఎస్సార్సీపీ మద్దతుతో ఎం.కుమార్ పోటీ చేస్తుండగా రెబల్ అభ్యర్థిగా ఆ పార్టీ నాయకుడు షేక్ రెహ్మాన్ బరిలో ఉన్నారు. ఆయన వైఎస్సార్సీపీ ఓట్లను చీల్చే అవకాశముంది.అనంతపురం జిల్లా రుద్రంపేట సర్పంచి (14,317 మంది ఓటర్లు) స్థానానికి టీడీపీ మద్దతుతో ఉప్పర హరిప్రసాద్ పోటీ చేస్తున్నారు. వైఎస్సార్సీపీ మద్దతుతో ఎం.లక్ష్మినారాయణ బరిలో ఉండగా ఆ పార్టీ మద్దతు ఆశించిన బాలాజీ రెబల్‌గా పోటీ చేస్తున్నారు. వైఎస్సార్సీపీ ఓట్లు చీలే అవకాశముంది.వైఎస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల (13,507 మంది ఓటర్లు) సర్పంచ్ స్థానంలో వైఎస్సార్సీపీ నేతలు, ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, విశ్వనాథరెడ్డిలు తమ మద్దతుదారులను బరిలో నిలిపారు. వైఎస్సార్సీపీ ఓట్లు చీలే అవకాశముంది.విజయనగరం జిల్లా కొత్తవలస (21,000ల మంది ఓటర్లు) సర్పంచి స్థానానికి టీడీపీ మద్దతుతో బొబ్బాది నాగమైడమ్మ పోటీచేస్తుండగా రెబల్‌గా బొబ్బాది శ్రీనివాస్ బరిలో ఉన్నారు. వైఎస్సార్సీపీ అండతో కె.పల్లవి పోటీచేస్తున్నారు. గట్టిపోటీ ఉంది.అనకాపల్లి జిల్లా చోడవరం సర్పంచ్ (21,950 మంది ఓటర్లు) స్థానానికి టీడీపీ మద్దతుతో గూనూరు సత్యనారాయణ బరిలో ఉండగా రెబల్‌గా ఇద్దరు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. రెబల్ అభ్యర్థులది నామమాత్రపు ప్రభావమే. వైఎస్సార్సీపీ మద్దతుతో గూనూరు రామచంద్రనాయుడు పోటీ చేస్తున్నారు.కర్నూలు జిల్లా హొళగొంద (13,051 మంది ఓటర్లు) సర్పంచ్ స్థానానికి టీడీపీ మద్దతుతో తిప్పేష్ పోటీ చేస్తుండగా రెబల్‌గా కొట్రమ్మ బరిలో ఉన్నారు. వైఎస్సార్సీపీ మద్దతుదారుగా నాగేశ్ బరిలో ఉన్నారు.ప్రకాశం జిల్లా టంగుటూరు సర్పంచ్ స్థానానికి టీడీపీ మద్దతుదారు బెల్లం జయంతిబాబు, ఆ పార్టీ రెబల్ వెంకటేశ్వర్లు మధ్య గట్టి పోటీ నెలకొంది. వెంకటేశ్వర్లుకు మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు మద్దతుంది.కాకినాడ జిల్లా సర్పవరం పంచాయతీలో (14,015 మంది ఓటర్లు) జనసేన మద్దతుదారు పుల్లా కృష్ణవేణి, టీడీపీ నేత పుల్లా సుధ (రెబల్ అభ్యర్థి) మధ్యనే పోటీ ఉంది. వైఎస్సార్సీపీ మద్దతుదారులెవరూ పోటీలో లేరు.కృష్ణా జిల్లా బాపులపాడు పంచాయతీ (13,679 మంది ఓటర్లు) ఎన్నికలో టీడీపీ, జనసేన సానుభూతిపరులిద్దరూ బరిలో నిలిచారు. జనసేనకు సర్పంచ్ సీటును కేటాయించగా టీడీపీ మద్దతుతో వి.లక్ష్మి, జనసేన మద్దతుతో చలమలశెట్టి అరుణ నామినేషన్లు వేశారు. కూటమి పార్టీల మధ్య ఓట్ల చీలిక వైఎస్సార్సీపీ మద్దతుదారు సునీతకు కలిసొచ్చే అంశం.తూర్పుగోదావరి జిల్లా కడియపులంక సర్పంచ్ స్థానానికి జనసేన నాయకుల మధ్యనే పోటీ ఉంది. పీఏసీఎస్ ఛైర్మన్ గట్టి నర్సయ్యకు ఆ పార్టీ మద్దతివ్వగా దీన్ని వ్యతిరేకిస్తూ ప్రచార కమిటీ కార్యదర్శి గెద్దం శివ పోటీ చేస్తున్నారు.తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం గ్రామీణం పరిధిలో కోలమూరు సర్పంచ్ స్థానానికి టీడీపీ, జనసేన సానుభూతిపరుల మధ్య పోటీ ఉంది. టీడీపీ ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి పిన్నంశెట్టి ఈశ్వరుడిని పోటీలో నిలిపారు. జనసేన నేత చెరుకూరి రామారావు పోటీలో ఉన్నారు. తిరుపతి జిల్లా కరకంబాడి సర్పంచ్ (10,649 మంది ఓటర్లు) స్థానంలో టీడీపీ మద్దతుదారుడు, వైఎస్సార్సీపీ రెబల్‌కీ మధ్య పోటీ ఉంది. తెలుగుదేశం మద్దతుతో రాజేంద్ర పోటీ చేస్తున్నారు. రెబల్‌గానూ ఆ పార్టీ నేత మునిరాజా బరిలో ఉన్నారు. మురుగయ్యకు వైఎస్సార్సీపీ మద్దతిచ్చినప్పటికీ రెబల్‌గా కేశవులు పోటీ చేస్తున్నారు. తిరుపతికి ఈ పంచాయతీ శివారునే ఉంటుంది.కడప జిల్లా చెన్నూరు సర్పంచ్ స్థానంలో వైఎస్సార్సీపీ మద్దతుదారు ముదిరెడ్డి దినేశ్‌రెడ్డి, టీడీపీ మద్దతుదారు శ్రీకాంత్‌రెడ్డిల మధ్య పోటీ నెలకొంది. గోవింద్‌రెడ్డి టీడీపీ రెబల్‌గా బరిలోకి దిగారు.ముందంజలో టీడీపీ మద్దతుదారులు : ఎన్టీఆర్ జిల్లాలోని నున్న, గొల్లపూడి, వైఎస్సార్, మైలవరం పంచాయతీలు, చిత్తూరు జిల్లా వి.కోట, తిరుపతి జిల్లా రేణిగుంట, అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం, అనంతపురం జిల్లా కంబదూరు పంచాయతీల సర్పంచ్ స్థానాల్లో తెలుగుదేశం మద్దతుదారులే పోటీలో ముందంజలో ఉన్నారు.పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లి పంచాయతీ (29,562 మంది ఓటర్లు)లో టీడీపీ, వైఎస్సార్సీపీ మద్దతుదారుల మధ్య పోటీ తీవ్రంగా ఉంది. తెలుగుదేశం మద్దతుతో గౌస్ బాషా, వైఎస్సార్సీపీ మద్దతుతో షబ్బీర్ అలీ పోటీ పడుతున్నారు. పట్టు నిలుపుకొనేందుకు వైఎస్సార్సీపీ శ్రమిస్తోంది.ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి (25,834 మంది ఓటర్లు) సర్పంచ్ స్థానంలో టీడీపీ మద్దతుదారుడు ముందంజలో ఉన్నారు. తెలుగుదేశం మద్దతుతో బొమ్మసాని జయంత్‌సాయి, వైఎస్సార్సీపీ మద్దతుతో కె. రామ్మోహన్‌రావు పోటీ చేస్తున్నారు.ఎన్టీఆర్ జిల్లా ప్రసాదంపాడు (19,863 మంది ఓటర్లు) సర్పంచ్ స్థానంలో టీడీపీ మద్దతుదారుడు బొప్పన హరికృష్ణ గెలుపు లాంఛనమే. ఇక్కడ 16 వార్డులకుగాను నాలుగు వార్డులు తెలుగుదేశం, నాలుగు వైఎస్సార్సీపీ మద్దతుదారులకు ఇచ్చేలా స్థానిక నాయకత్వం మధ్య ఒప్పందం కుదిరింది.ఎన్టీఆర్ జిల్లా నిడమానూరు (10,338 మంది ఓటర్లు) సర్పంచ్ స్థానంలో టీడీపీ మద్దతుదారుడు బండి వెంకటరావు గెలుపు నల్లేరు మీద నడకే. ఇక్కడ చివరి నిమిషం వరకూ వైఎస్సార్సీపీ మద్దతుగా నామినేషన్ వేసేందుకు కూడా ఎవరూ ముందుకు రాలేదు. ఏడాదిగా వైఎస్సార్సీపీ మద్దతుతో ఈ స్థానం నుంచి పోటీ చేసేందుకు అన్నీ సిద్ధం చేసుకున్న పరిమి సింధూర ఎంపీటీసీ ఫలితాల్ని చూసి వెనక్కి తగ్గారు. వైఎస్సార్సీపీ ఇన్‌ఛార్జి వల్లభనేని వంశీ పట్టుబట్టడంతో ఆఖరి నిమిషంలో శీలం రంగారావు పోటీకి సమ్మతించారు.ఇదే జిల్లా గుంటుపల్లి (10,700 మంది ఓటర్లు) పంచాయతీ టీడీపీకు కంచుకోట. ఇక్కడ ఆ పార్టీ మద్దతుతో ఆనంద్‌కుమార్ పోటీ చేస్తున్నారు. పార్టీ మద్దతు ఆశించిన తెలుగుదేశం నేత రవికాంత్‌కు వైఎస్సార్సీపీ మద్దతిచ్చి బరిలో నిలిపింది. దీన్ని వ్యతిరేకిస్తూ అనూహ్యంగా ఆ పార్టీ నేత రత్నం మేరి రెబల్‌గా బరిలో నిలిచారు. రత్నం మేరి వైఎస్సార్సీపీ ఓట్లను చీల్చే అవకాశముంది. ఆనంద్‌కుమార్ ముందంజలో ఉన్నారు.కర్నూలు జిల్లా ఆలూరు సర్పంచ్ (10,813 మంది ఓటర్లు) స్థానంలో టీడీపీ, వైఎస్సార్సీపీ సానుభూతిపరులు పోటాపోటీగా తలపడుతున్నారు. తెలుగుదేశం మద్దతుతో జయన్న, వైఎస్సార్సీపీ మద్దతుతో మురళీకృష్ణ బరిలో ఉన్నారు. జయన్నకు వివాదరహితుడనే పేరుంది. వైఎస్సార్సీపీ మద్దతుదారుడు ఎక్కువగా బళ్లారిలో ఉంటారనే అభిప్రాయంలో స్థానిక ఓటర్లలో ఉంది.తిరుపతి జిల్లా రైల్వేకోడూరు (23,714 మంది ఓటర్లు)లో టీడీపీ ముందంజలో ఉంది. ఆ పార్టీ మద్దతుదారుడిగా మురళీధర్‌గౌడ్ పోటీ చేస్తున్నారు. వైఎస్సార్సీపీ మద్దతుతో శ్యామున్నీసా బరిలో ఉన్నారు.ఎన్టీఆర్ జిల్లా రామవ రప్పాడు (22,062 మంది ఓటర్లు) సర్పంచి స్థానంలో టీడీపీ మద్దతుతో కొల్లా ఆనంద్, జనసేన మద్దతుతో రత్నం నాగేశ్వరరావు బరిలో ఉన్నారు. వైఎస్సార్సీపీ మద్దతుతో నామినేషన్ వేసిన సాంబశివరావు పెద్దగా ప్రచారం కూడా చేయడం లేదు. విజయవాడలో కలిసిపోయిన గ్రామం ఇది.పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు సర్పంచ్ (13,795 మంది ఓటర్లు) స్థానంలో టీడీపీ సానుభూతిపరులు, రెబల్ మధ్య పోరు హోరాహోరీగా ఉంది. తెలుగుదేశం మద్దతుతో మామిడిశెట్టి వరలక్ష్మి, రెబల్‌గా మన్నే దేవి, వైఎస్సార్సీపీ మద్దతుతో నాగలక్ష్మి పోటీ చేస్తున్నారు.ఎన్టీఆర్ జిల్లా ఎనికేపాడు (11,065 మంది ఓటర్లు) సర్పంచ్ స్థానానికి టీడీపీ మద్దతుదారు కొదాలి పద్మావతిని విజయం వరించే అవకాశముంది. ఇక్కడ వైఎస్సార్సీపీ మద్దతుతో మాదు చంద్రిక పోటీ చేస్తున్నారు. రెబల్ అభ్యర్థిగా జనసేన నాయకుడు టంకశాల కృష్ణకుమార్ బరిలో ఉన్నారు. విజయవాడకు శివార్లలో ఉండే ఎనికేపాడు అభివృద్ధికి కేంద్రంగా ఉంది.బాపట్ల జిల్లా మార్టూరు సర్పంచ్ (15,860 మంది ఓటర్లు) స్థానానికి టీడీపీ మద్దతుతో గౌతుకట్ల వీరాంజనేయులు, వైఎస్సార్సీపీ మద్దతుతో కుందుర్తి గఫూర్ పోటీ చేస్తున్నారు. టీడీపీ మద్దతుదారుడు ముందంజలో ఉన్నారు. ఇదే జిల్లా ఇంకొల్లు (13,600 మంది ఓటర్లు) స్థానంలోనూ ఇదే పరిస్థితి. ఇక్కడ తెలుగుదేశం మద్దతుతో షేక్ మహమ్మద్ రఫీ, వైఎస్సార్సీపీ తరపున అద్దంకి సాయి బరిలో ఉన్నారు.కోనసీమ జిల్లా రాజోలు పంచాయతీలో టీడీపీ, జనసేన మద్దతుదారుల మధ్యనే ప్రధాన పోటీ ఉంది. వైఎస్సార్సీపీ సానుభూతిపరుడైన మట్టా ఏడుకొండలు పోటీ చేస్తున్నారు. ఇక్కడ 10,634 ఓటర్లున్నారు. తెలుగుదేశం మద్దతుదారు పామర్తి రమణను జడ్పీ ఛైర్‌పర్సన్, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్? గొల్లపల్లి అమూల్య బలపరిచారు. జనసేన మద్దతుదారు దారపురెడ్డి బాబ్జీకి ఎమ్మెల్యే దేవవరప్రసాద్ అండదండలున్నాయి.

కాకినాడ మత్స్యకారుల జాడేదీ ఆందోళనలో కుటుంబసభ్యులు



కాకినాడ జిల్లాలో ఏడుగురు మత్స్యకారుల అదృశ్యమైన ఘటన తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. యు.కొత్తపల్లి మండలం సుబ్బంపేటకు చెందిన మత్స్యకారులు చేపల వేటకు వెళ్లి సముద్రంలో అదృశ్యమయ్యారు .సముద్రంలో చేపల వేటకు వెళ్లిన ఏడుగురు మత్స్యకారుల ఆచూకీ పది రోజులుగా తెలియడం లేదు. దీంతో కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం యు.కొత్తపల్లి మండలంలోని సుబ్బంపేట గ్రామస్థులు తల్లడిల్లుతున్నారు. ఈ ప్రాంతానికి చెందిన గిరికన సింహాద్రి, గంపల ప్రకాశ్, సూరాడ చిన్న, మేరుగు నారాయణ, తిర్రి నారాయణ, కందాల రాంబాబు, సూరాడ కొండలరావు ఈ నెల 10న సముద్రంలోకి వేట కోసం వెళ్లారు. ఈ నెల 14న కుటుంబ సభ్యులతో ఫోన్ ద్వారా మాట్లాడారు.ఈ నెల 15 నుంచి మత్స్యకారుల దగ్గరున్న ఫోన్లు పనిచేయకపోవడంతో కుటుంబ సభ్యులకు అప్పటి నుంచి సమాచారం అందట్లేదు. బోటులోని ట్రాన్స్‌పాండర్ సిగ్నల్స్ కూడా అందకపోవడంతో 19న రాత్రి కోస్ట్‌గార్డ్ టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేశారు. మరుసటి రోజు నుంచే సిబ్బంది గాలింపు చేపట్టినా ఆచూకీ దొరకలేదు. చివరిగా వీరి బోటు ఒడిశాలోని పారాదీప్ సమీపంలో కనిపించిందని మరో బోటులో వేటకు వెళ్లి వచ్చిన మత్స్యకారులు చెప్పడంతో అక్కడే ముమ్మరంగా గాలిస్తున్నారు.బోటుతో పాటు మత్స్యకారులు అదృశ్యం నాలుగు రోజులుగా గాలింపు చేపడుతున్న అధికారులు ఆ సమాచారం బయటకు వెల్లడించలేదు. బోటుతో పాటు మత్స్యకారులు అదృశ్యమైన విషయం మంగళవారం వెలుగులోకి వచ్చింది. ఆ తర్వాత ప్రకటనలు జారీచేశారు. అక్వాస్ తుపాను ఉత్తరాంధ్రలో తీరం దాటుతుందని వీరంతా ఒడిశా వైపు వేటకు వెళ్లారు. తీరా తుపాను దిశ మార్చుకుని అటుగానే వెళ్లి తీరం దాటింది. ఆ సమయంలో ప్రమాదంలో చిక్కుక్కున్నారేమో అని కుటుంబ సభ్యులు, స్థానికులు ఆందోళన చెందుతున్నారు. కోస్ట్‌గార్డు, నేవీకి, బంగ్లాదేశ్, మయన్మార్ తీరప్రాంత అధికారులకు సమాచారం తెలియజేసినట్లు మత్స్యశాఖ ఉప సంచాలకులు కృష్ణారావు చెప్పారు.అధికారులకు సీఎం ఆదేశాలు : సముద్రంలో గల్లంతైన బోటు ఆచూకీ కనుగొని, మత్స్యకారుల్ని క్షేమంగా తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారుల్ని ఆదేశించారు. మత్స్యకారులకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు కుటుంబ సభ్యులకు తెలియజేయాలని వారికి ధైర్యం చెప్పాలని సూచించారు. కోస్ట్‌గార్డు నౌకలు, హెలికాప్టర్లతో గాలింపు చర్యలు చేపట్టామని అధికారులు సీఎంకు వివరించారు. గాలింపు చర్యల్లో ఎలాంటి అలసత్వం లేకుండా చూడాలని చంద్రబాబు ఆదేశించారు.ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. మత్స్యకారుల ఆచూకీ కోసం చేపట్టిన గాలింపు చర్యలపై కాకినాడ కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేయాలన్నారు. ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. మత్స్యకారుల ఆచూకీ కోసం గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేయాలని వైఎస్సార్సీపీ అధ్యక్షుడు జగన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

సోలార్ బ్యాటరీ పేలి చిన్నారి సజీవదహనం నీళ్లలో పడి అన్నాచెల్లెలు మృతి



నంద్యాలలో సోలార్ ప్యానల్ బ్యాటరీ పేలడంతో ఓ బాలుడు మృతి చెందాడు. విజయనగరంలో నీట మునిగి ఇద్దరు చిన్నారులు ప్రాణాలు విడిచారు.తల్లిదండ్రుల చిన్నపాటి నిర్లక్ష్యం, అజాగ్రత్త వల్ల చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇంటి ఆవరణల్లోని సంపుల్లో పడిపోతుండటం, రోడ్డు ప్రమాదాలకు గురి కావడం, నీటిలో మునిగిపోవడం వంటి ఊహించని దుర్ఘటనలు, రకరకాల వస్తువులు తినేయాలనే ఆశతో పిల్లలు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అల్లారుముద్దుగా పెంచుకున్న చిన్నారులు తమ కళ్ల ముందే అకాల మరణం చెందుతుండటంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటుతున్నాయి.నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని కొత్తపల్లి మండలం ఎర్రమటం గ్రామ పంచాయతీ మజర గ్రామమైన బలపాల తిప్ప గ్రామంలో మంటల్లో బాలుడు సజీవ దహనం అయ్యాడు. బలపాల తిప్ప గ్రామంలో చెంచు గిరిజనులు నివాసం ఉంటున్నారు. వీరు సోలార్ ప్యానల్ ద్వారా విద్యుత్‌ను వినియోగిస్తూ పూరి గుడిసెల్లో జీవనం సాగిస్తున్నారు.సోలార్ ప్యానల్ బ్యాటరీ పేలడంతో : మంగళవారం సోలార్ ప్యానల్ బ్యాటరీ పేలడంతో గుడిసెలో ఒక్కసారి మంటలు చెలరేగి చుట్టుముట్టాయి. ఈ సమయంలో బాలుడు తండ్రి కాట్రాజ్ ఈరన్న పొలం పనులకు వెళ్ళాడు. తల్లి భారతమ్మ ఇంటి బయట బట్టలు ఉతుకుతూ ఉంది. మంటలు ఒక్కసారిగా చుట్టుముట్టడంతో తల్లికి పాలు పోక కేకలు వేసింది. చుట్టుపక్కల వారు వచ్చేలోగా మంటల్లో బాలుడు సజీవ దహనం అయ్యాడు. ఆ తల్లిదండ్రులకు ఇద్దరు కుమారులు. చిన్న కుమారుడైన ధర్మ కిరణ్ మంటల్లో ఆహుతి అయ్యాడు. కళ్లెదుటే కన్న కుమారుడు అగ్నికి ఆహుతి అవుతుండటంతో ఆ తల్లి గుండె తల్లడిల్లిపోయింది.నీళ్లలో పడి అన్నాచెల్లెలు : ఇదిలా ఉండగా విజయనగరం జిల్లా గరివిడి మండలం వెంకుపాత్రునిరేగలో మరో విషాదం చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు చిన్నారులు నీటి గెద్దలో పడి ప్రాణాలు కోల్పోయారు. గ్రామానికి చెందిన ఎరబోలు ధనుష్ (7), ఎరబోలు వర్ష (4) ఇద్దరూ అన్నాచెల్లెళ్లు. ఎప్పటిలాగే ఇంటి వద్ద ఆడుకుంటూ వెళ్లిన చిన్నారులిద్దరూ ప్రమాదవశాత్తు గ్రామ సమీపంలోని నీటి గెద్దలో స్నానానికి దిగి పడిపోయారు. గమనించిన స్థానికులు వెంటనే గెద్దలో దిగి చిన్నారులను బయటకు తీశారు.ప్రాణాలతో ఉంటారన్న ఆశతో హుటాహుటిన చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, చిన్నారులను పరీక్షించిన వైద్యులు అప్పటికే వారు మృతి చెందినట్లు నిర్ధారించారు. వైద్యుల ప్రకటనతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఒకేసారి ఇద్దరు బిడ్డలను కోల్పోవడంతో వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. చిన్నారుల మృతదేహాలను స్వగ్రామమైన వి.పి. రేగకు తరలించారు. విగతజీవులుగా పడి ఉన్న చిన్నారులను చూసేందుకు గ్రామస్థులు పెద్ద ఎత్తున తరలిరావడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.అప్పటివరకు తమ కళ్లముందే ఆడుకుంటూ సందడి చేసిన ఆ ఇద్దరు చిన్నారులు కొద్దిసేపటికే విగతజీవులుగా మారారు. అల్లారుముద్దుగా పెంచుకుంటున్న బిడ్డలు నీటి గెద్దలో పడి ప్రాణాలు కోల్పోవడంతో ఆ తల్లిదండ్రులకు కడుపుకోత మిగిలింది.

ఏసీబీలో ఇంటి దొంగలు డబ్బులిస్తే కేసు మూసివేయిస్తానంటూ ఇన్‌స్పెక్టర్ బేరసారాలు



ఓ ఏసీబీ ఇన్‌స్పెక్టర్ వ్యవహారశైలి ఆ శాఖ ప్రతిష్టకు మచ్చ తెచ్చేలా మారింది. ఓ కేసులో చిక్కిన నిందితుడి నుంచి డబ్బులు వసూలు చేయడం సంచలనంగా మారింది.మిమ్మల్ని కేసులో నుంచి తప్పించేందుకు సహకరిస్తా! 30 లక్షలు ఇస్తే కేసు నీరుగార్చేలా చేసి మీకు అనుకూలంగా మార్చేస్తా! అయితే మీరు మాత్రం దర్యాప్తు అధికారి కక్ష కట్టినట్లు వ్యవహరిస్తున్నారని మాపై ఫిర్యాదు చేయండి! అప్పుడు మాకెలాంటి ఇబ్బంది ఉండదు! ఇదీ ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో నిందితుడితో ఓ ఏసీబీ అధికారి సాగించిన సంభాషణ. కంచే చేను మేసిన విధంగా అవినీతిని నిరోధించాల్సిన అధికారే లంచాల బాట పట్టిన వ్యవహారం ప్రస్తుతం ఏసీబీ అధికార వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది.ప్రభుత్వ కార్యాలయాల్లో లంచగొండుల ఆట కట్టించాల్సిన ఏసీబీ అధికారులే అక్రమార్కులతో చేతులు కలిపి లంచం డిమాండ్ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఓ వైపు వరుస ట్రాప్ కేసులు, మరోవైపు ఆదాయానికి మించిన ఆస్తుల కేసులతో అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న తరుణంలో, ఓ ఏసీబీ ఇన్‌స్పెక్టర్ వ్యవహారశైలి ఆ శాఖ ప్రతిష్టకు మచ్చ తెచ్చేలా మారింది. బాధితుడిగా మారిన సదరు నిందితుడు నేరుగా ఏసీబీ ఉన్నతాధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయటపడింది. దీనిపై తీవ్రంగా స్పందించిన ఉన్నతాధికారులు సదరు ఇన్‌స్పెక్టర్‌పై బదిలీ వేటు వేసి, అంతర్గత విచారణ చేయాలని ఆదేశించారు.

కాంట్రాక్టర్ ములాఖత్

హైదరాబాద్ శివార్లలో విద్యుత్తు పంపిణీ సంస్థలో పనిచేస్తున్న ఓ అధికారిపై ఏడాది క్రితం నమోదు చేసిన ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఈ వ్యవహారం అంతా నడిచింది. బెయిల్‌పై విడుదలైన నిందితుడు తన కేసును పర్యవేక్షిస్తున్న ఇన్‌స్పెక్టర్ లంచం డిమాండ్ చేశారంటూ ఏసీబీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. గతేడాది సెప్టెంబరులో నిందితుడు కారాగారంలో ఉన్న సమయంలో ఓ కాంట్రాక్టర్ ములాఖత్‌పై ఆయన్ను కలిశాడు. నిందితుడి కేసును పర్యవేక్షిస్తున్న అధికారి తనకు బాగా పరిచయమంటూ డబ్బులిస్తే కేసు మూసివేయించేలా చేస్తానంటూ చెప్పాడు. బెయిల్‌పై బయటికి వచ్చిన నిందితుడికి కాంట్రాక్టర్ మరోసారి ఫోన్‌చేసి అదే విషయం చెప్పాడు. ఈ క్రమంలో బెయిల్ షరతుల నిమిత్తం నిందితుడు గతేడాది డిసెంబరులో ఏసీబీ కార్యాలయానికి వెళ్లినప్పుడు దర్యాప్తు బృందంలోని ఓ కీలకాధికారి చేసిన సూచనను ఆసరాగా చేసుకుని దర్యాప్తు అధికారి నిందితుడితో బేరసారాలు మాట్లాడారు.నిందితుడిని అరెస్ట్ చేసినప్పుడు అతడికి బినామీగా అదేహోదా కలిగిన అధికారిని కేసులో మరో అక్యుస్డ్‌గా చేర్చారు. అయితే ఉన్నతాధికారుల

స్మోకింగ్ అలవాటు లేకపోయినా “లంగ్ క్యాన్సర్” ముప్పు ఈ లక్షణాలు కనిపిస్తే అలర్ట్ అవ్వాల్సిందే

నిశ్శబ్ద హంతకిగా ఊపిరితిత్తుల క్యాన్సర్

నాన్ స్మోకర్స్‌లో కూడా లంగ్ క్యాన్సర్

ఈ జాగ్రత్తలు తీసుకోవాలని సూచన



ప్రపంచవ్యాప్తంగా అతి ఎక్కువగా కనిపించే క్యాన్సర్లలో లంగ్ క్యాన్సర్ ఒకటి. దీని మూలంగా ఏటా 18 లక్షల మంది మృత్యువాత పడుతున్నారని పలు పరిశోధనలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే ఊపిరితిత్తుల క్యాన్సర్ అనగానే స్మోకింగ్ చేసేవారికి మాత్రమే వస్తుందని చాలా మంది భావిస్తుంటారు. దీంతో కొన్ని విషయాల్లో నిర్లక్ష్యం చేస్తుంటారు. అయితే పొగ తాగని వారిలో కూడా ఊపిరితిత్తుల క్యాన్సర్ ముప్పు పొంచి ఉందని నిపుణులు చెబుతున్నారు. ‘ఊపిరితిత్తుల క్యాన్సర్ అవగాహన మాసం’ సందర్భంగా పొగతాగని వారిలో లంగ్ క్యాన్సర్ ఎందుకు వస్తుంది ఎలాంటి లక్షణాలు ఉంటాయి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఈ స్టోరీలో చూద్దాం.శ్వాస మనకు ప్రాణాధారం. శ్వాస లేకపోతే మనకు జీవం లేదు. ప్రాణవాయువు అందడం ఆలస్యం అవుతున్న కొద్దీ ఉక్కిరి బిక్కిరి అయిపోతుంటారు. అందుకే అవయవాల్లో ఊపిరితిత్తులకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. కానీ, లంగ్ క్యాన్సర్ రూపంలో ఊపిరితిత్తులకు పెను ప్రమాదం ముంచుకొస్తోంది. స్మోకింగ్ చేసేవారితో పాటు నాన్ స్మోకర్స్ కూడా ఈ క్యాన్సర్ బారిన పడుతున్నారు. అందుకు వివిధ రకాల కారణాలు ఉన్నాయంటున్నారు నిపుణులు.స్మోకింగ్ చేయకపోయినా లంగ్ క్యాన్సర్ ఎందుకు: ప్రపంచవ్యాప్తంగా నమోదవుతున్న ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులలో దాదాపు 10 నుంచి 20 శాతం మందికి ధూమపానం చేసే అలవాటు లేదని సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ చెబుతోంది. దీనికి వివిధ కారణాలు ఉన్నాయట. అవేంటంటే.సెకండ్ హ్యాండ్ స్మోకింగ్: ధూమపానం అలవాటు లేకపోయినా క్యాన్సర్ రావడానికి దీనిని ప్రధాన కారణంగా చెబుతున్నారు నిపుణులు. అంటే స్మోకింగ్ చేయకుండా ఆ పొగ పీల్చిన ప్రమాదమే అంటున్నారు. ధూమపానం చేయని వారు ఇతరులు వదిలే పొగాకు పొగను పీల్చడం వల్ల ప్రమాదకరమైన విషపదార్థాలు వారి శరీరంలోకి చేరుతాయని.. ఇది ఊపిరితిత్తులకు తీవ్రమైన హానీ కలిగిస్తుందని పేర్కొంటున్నారు. సాధారణంగా ఇళ్లు, పార్కింగ్, కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలలో ఇటువంటి పరిస్థితులు ఎక్కువగా ఎదురవుతాయంటున్నారు.వాయు కాలుష్యం: కాలుష్యం కూడా ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు కారకంగా నిపుణులు చెబుతున్నారు. వాయు కాలుష్యంలోని సూక్ష్మకణాలు (పీఎం2.5), ఊపిరితిత్తులలోకి లోతుగా చొచ్చుకుపోయి నిరంతర వాపు, కణాల నష్టానికి కారణమవుతాయని చెబుతున్నారు. దీర్ఘకాలం పాటు ఇలాంటి కలుషిత గాలిని పీల్చడం వల్ల, ధూమపానం చేయని వారిలో సైతం ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే ప్రమాదం గణనీయంగా పెరుగుతుందంటున్నారు. కేవలం వాహనాల నుంచి వచ్చే పొగ మాత్రమే కాకుండా భవన నిర్మాణాల ధూళి, పరిశ్రమల ఉద్గారాలు, శీతకాలపు పొగమంచు వంటివి లంగ్ క్యాన్సర్‌కు కారణమవుతాయని వివరిస్తున్నారు.వెంటిలేషన్ లేని కిచెన్: ఎక్కువ వేడితో ఆహారాన్ని వేయించడం, పదే పదే మరిగించిన నూనెలను వాడటం లేదా కట్టెలు, బొగ్గు, కిరోసిన్ వంటి సంప్రదాయ ఇంధనాలను ఉపయోగించడం వల్ల వంటగదిలో ప్రమాదకరమైన పొగ, ఆవిరి పేరుకుపోతాయని నిపుణులు. వీటి ద్వారా విడుదలయ్యే సూక్ష్మకణాలను ప్రతిరోజూ పీల్చడం వల్ల ఊపిరితిత్తులు తీవ్రంగా దెబ్బతింటాయని హెచ్చరిస్తున్నారు. కాలక్రమేణా, ఈ నిరంతర కాలుష్యం ఊపిరితిత్తులకు శాశ్వత నష్టాన్ని కలిగిస్తుందని అంటున్నారు. ముఖ్యంగా గృహిణులు, వంట మనుషులు, సరైన వెంటిలేషన్ లేని కిచెన్లలో సాంప్రదాయ పొయ్యిలు వాడే కుటుంబ సభ్యులు దీనివల్ల ఎక్కువగా ప్రభావితమవుతారని వివరిస్తున్నారు.జన్యుపరమైన కారణాలు: ఇది కూడా ధూమపానం చేయనివారిలో లంగ్ క్యాన్సర్‌కు కారణంగా చెబుతున్నారు నిపుణులు. క్యాన్సర్ తలెత్తటంలో వంశపారంపర్యంగా సంక్రమించే జన్యువులూ కీలకపాత్ర పోషిస్తాయని, కుటుంబంలో ఎవరికైనా ఈ వ్యాధి ఉన్నట్లయితే, జన్యు మార్పుల వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం 5% వరకూ ఉండొచ్చంటున్నారు.“ధూమపానం అలవాటు లేకపోయినా పర్యావరణ కాలుష్యం, జన్యువులు, ఆస్‌బెస్టాస్, ఆరెన్సిక్, రాడాన్ వంటి క్యాన్సర్ కారకాలు ముప్పును తెచ్చిపెడతాయి. నిజానికి ఊపిరితిత్తి క్యాన్సర్ కేసుల్లో 50-60% నివారించదగ్గవే. దీని బారినపడ్డా తొలిదశలో గుర్తిస్తే నయం చేయొచ్చు కూడా. అందుకే తగిన జాగ్రత్తలు తీసుకుంటూనే దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపించినప్పుడు వైద్యులను సంప్రదిస్తే హైరెజల్యూషన్ లోడోస్ రేట్ సీటీ స్కాన్ పరీక్ష ద్వారా వ్యాధిని నిర్ధారించి తగిన చికిత్స అందిస్తారు” - డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావు, చైర్మన్ అండ్ చీఫ్ ఆఫ్ సర్జికల్ ఆంకాలజీ రెనోవా సౌమ్య హాస్పిటల్ కార్ఖానా, సికింద్రాబాద్

ఇవి కూడా

సిమెంట్ పరిశ్రమలు, బొగ్గు గనులు, పెట్రోలియం కంపెనీల నుంచి వెలువడే ఆస్‌బెస్టాస్, ఆర్సెనిక్ వంటి క్యాన్సర్ కారకాలు ముప్పును తెచ్చిపెడతాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, వీటికి ఎంత ఎక్కువకాలం ప్రభావితమయ్యారనేదాన్ని బట్టి ప్రమాదం పొంచి ఉంటుందని వివరిస్తున్నారు.అరుదుగా భూగర్భం నుంచి వెలువడే రంగు, వాసన లేని రాడాన్ అనే వాయువూ క్యాన్సర్‌కు బీజం వేయొచ్చని చెబుతున్నారు.రోగనిరోధక వ్యవస్థను పక్కదారి పట్టించే జబ్బులు, ఇతర భాగాల్లో తలెత్తే క్యాన్సర్ కణాలు ఊపిరితిత్తులకు వ్యాపించటమూ కణితులకు దోహదం చేయొచ్చంటున్నారు.ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దు: పొగ తాగినా, తాగకపోయినా ఊపిరితిత్తుల లక్షణాలు ఒకటే ఉంటాయని, కానీ తొలి దశలో ఇవి చాలా తక్కువగా ఉండి సాధారణ ఇన్ఫెక్షన్లలా భావించేలా చేస్తాయంటున్నారు. ఇక పొగ తాగని వారిలో సాధారణంగా ‘అడెనోకార్సినోమా’ అనే లంగ్ క్యాన్సర్ ఎక్కువగా కనిపిస్తుందని, ఇది ఊపిరితిత్తుల బయటి అంచులలో మొదలవుతుంది కాబట్టి లక్షణాలు ఆలస్యంగా బయటఎ డతాయంటున్నారు. అయినా కానీ కొన్ని లక్షణాల ఆధారంగా దీనిని గుర్తించవచ్చంటున్నారు. అవేంటంటే.రెండు వారాలకు పైగా తగ్గకుండా వేధించే పొడి దగ్గు దగ్గినప్పుడు కఫంలో రక్తం పడటం కొద్దిపాటి పనికి కూడా తొందరగా అలసిపోవడంశ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. కారణం లేకుండా గొంతు బొంగురుపోవడం. ఛాతీలో లేదా భుజాలలో నిరంతర నొప్పి. ఆకలి తగ్గడం, అకస్మాత్తుగా బరువు తగ్గిపోవడం. గురక, ఆయాసం తీసుకోవాల్సిన జాగ్రత్తలివే: ధూమపానం అలవాటు లేకపోయినా సరే ఊపిరితిత్తుల క్యాన్సర్ నుంచి బయటపడేందుకు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. అవేంటంటే.వాయు కాలుష్యానికి గురికాకుండా ఉండేందుకు బయటకు వెళ్లినప్పుడు నాణ్యమైన మాస్కులు (ఛీ95) ధరించడం ముఖ్యమ ంటున్నారు.పొగతాగే వారికి దూరంగా ఉండమం టున్నారు.వంటగదిలో ఎగ్జాస్ట్ ఫ్యాన్లు, చిమ్నీలను ఉపయోగించడం, కిటికీలను తెరిచి ఉంచడం ద్వారా గాలి వెలుతురు మెరుగుపరచుకోవచ్చని సలహా ఇస్తున్నారు.సాధ్యమైనప్పుడల్లా స్వచ్ఛమైన వంట ఇంధనాలను ఎంచుకోవాలంటున్నారు.ప్రమాదకర వాతావరణంలో పనిచేసే వారు, కాలుష్యం లేదా ధూళి ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఉండేవారు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని సూచిస్తున్నారు.

మెదడు చురుగ్గా.. పేగులు పదిలంగా.. డార్క్ చాక్లెట్‌తో ట్రై చేయాల్సిన సూపర్ కాంబినేషన్స్!

కేవలం డార్క్ చాక్లెట్ కాకుండా కాంబినేషన్స్‌తో పోషకాలు రెట్టింపు

బ్లూబెర్రీస్ యాంటీ ఆక్సిడెంట్లతో మెదడు పనితీరును మెరుగు

బ్లాక్ కాఫీతో కలిపి తీసుకుంటే జీర్ణక్రియకు మేలు

మెగ్నీషియం సమృద్ధిగా ఉండే బాదం, పిస్తాతో ప్రశాంతమైన నిద్ర

చీజ్‌తో కలిపి తీసుకుంటే శరీరంలో అదుపులో చక్కెర స్థాయిలు



తీపి తినాలన్న కోరికను తీర్చుకోవడానికి డార్క్ చాక్లెట్‌ను ఎంచుకోవడం ఆరోగ్య స్పృహ ఉన్నవారికి అలవాటే. సాధారణంగా లభించే చాక్లెట్లతో పోలిస్తే ఇందులో కోకో శాతం ఎక్కువ. పంచదార మోతాదు తక్కువ. అయితే కేవలం డార్క్ చాక్లెట్‌ను మాత్రమే కాకుండా సరైన ఆహార పదార్థాలతో కలిపి తీసుకుంటే శరీరానికి అందే పోషకాలు రెట్టింపవుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. రోజువారీ స్నాక్స్ అలవాట్లను మరింత ఆరోగ్యవంతంగా మార్చుకోవడానికి డార్క్ చాక్లెట్‌తో కలిపి తీసుకోదగిన మేలైన కాంబినేషన్లు చూద్దాం.

బాదం, పిస్తా గింజలతో ప్రశాంత నిద్ర

రాత్రి వేళల్లో చిన్నపాటి చిరుతిండి తినే అలవాటు ఉన్నవారికి ఈ కాంబినేషన్ సరైన ఎంపిక. డార్క్ చాక్లెట్, డ్రై నట్స్ (ముఖ్యంగా బాదం, పిస్తా) రెండింటిలోనూ పుష్కలంగా మెగ్నీషియం ఉంటుంది. ఇది నరాల ఒత్తిడిని తగ్గించి, కండరాలను శాంతపరుస్తుంది. దీంతో చక్కటి, గాఢమైన నిద్ర పడుతుంది.

బ్లూ బెర్రీలతో బ్రెయిన్ పవర్

డార్క్ చాక్లెట్‌లోని ఫ్లేవనాయిడ్స్, బ్లూబెర్రీస్‌లోని యాంటీ ఆక్సిడెంట్లు కలిసి శరీరంలో ఇన్‌ఫ్లమేషన్, అంతర్గత మంటను తగ్గించే ఔషధంగా పనిచేస్తాయి. ఈ కలయిక కేవలం రోగనిరోధక వ్యవస్థకే కాకుండా, మెదడు కణాల చురుకుదనానికి, ఏకాగ్రతను పెంచడానికి తోడ్పడుతుంది. తీపి, పులుపుల మిశ్రమ రుచితో మానసిక ఉల్లాసాన్ని ఇచ్చే అద్భుతమైన చిరుతిండి ఇది.

చీజ్‌తో రక్తంలో చక్కెర సమతుల్యం

సాధారణంగా చాక్లెట్‌తో చీజ్ తినడం కాస్త వింతగా అనిపించవచ్చు. కానీ పోషకాల సమతుల్యత పరంగా ఇది బెస్ట్ ఆప్షన్. చీజ్ నుంచి అవసరమైన ప్రొటీన్లు, మంచి కొవ్వులు లభిస్తే.. డార్క్ చాక్లెట్ పీచు పదార్థాన్ని అందిస్తుంది. ఈ రెండింటి కలయిక శరీరం చక్కెరను నెమ్మదిగా గ్రహించేలా చేసి, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా కట్టడి చేస్తుంది.

బ్లాక్ కాఫీతో జీర్ణక్రియకు ఊతం

పాలు, చక్కెర లేని బ్లాక్ కాఫీతో డార్క్ చాక్లెట్ ముక్కను ఆస్వాదించడం కాఫీ ప్రియులకు కొత్త అనుభూతిని ఇస్తుంది. ఈ రెండింటిలోనూ శరీరానికి మేలు చేసే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. పేగుల్లో మేలు చేసే బ్యాక్టీరియాను సమతుల్యం చేయడంలో, జీర్ణవ్యవస్థ సజావుగా సాగడంలో ఈ సమ్మేళనం ఎంతగానో ఉపయోగపడుతుంది.

చలికాలంలో ఆరోగ్యంగా ఉండాలా ఈ ఆహారాలు మీ డైట్‌లో చేర్చుకోవాలట

వింటర్‌లో కామన్‌గా జలుబు, దగ్గు, ఫ్లూ వంటి సమస్యలు

వీటిని నుంచి బయటపడేందుకు ఈ ఫుడ్స్ హెల్ప్ అవుతాయంటున్న నిపుణులు!



క్రమక్రమంగా చలి పెరుగుతోంది. ఇక వింటర్ అంటే జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి సీజనల్ రోగాలు క్యూ కడతాయి. దీనికి తోడు వాతావరణం చల్లగా ఉండటంతో జీర్ణశక్తి మందగిస్తుంది. శరీరానికి ఎండ సరిగ్గా తగలక విటమిన్ డి లోపం తలెత్తుతుంది. ఫలితంగా వైరల్ ఇన్ఫెక్షన్లు, ఇతర అనారోగ్యాలు శరీరంపై సులభంగా దాడి చేస్తాయి. అయితే ఈ సమస్యలను నివారించి సంపూర్ణ ఆరోగ్యం పొందాలంటే చలికాలంలో లభించే కొన్ని ఆహార పదార్థాలను డైట్‌లో చేర్చుకోవాలని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.చెరకు: చలికాలంలో జీవక్రియలు నెమ్మదించడం వల్ల అదనపు కొవ్వులు, విషతుల్యాలు ఎప్పటికప్పుడు బయటికి వెళ్లిపోకుండా శరీరంలో పేరుకుపోతాయని.. దీని ప్రభావం కాలేయంపై పడుతుందంటున్నారు నిపుణులు. అయితే ఇది ఆరోగ్యానికి మంచిది కాదంటున్నారు. కాబట్టి శరీరంలోని విషతుల్యాలను బయటికి పంపించడంలో చెరకు రసం కీలక పాత్ర పోషిస్తుందని చెబుతున్నారు. ఇందులో ఉండే ఆల్కలీన్ సమ్మేళనాలే ఇందుకు కారణమని.. ఇవి శరీరంలో ఆమ్ల స్థాయిల్ని క్రమబద్ధీకరించడంలో సహకరిస్తాయంటున్నారు. అలాగే ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి, వాపును నివారిస్తాయని.. చలికాలంలో వచ్చే వైరల్ ఇన్ఫెక్షన్లతో పోరాడే రోగనిరోధక కణాలను ఉత్తేజపరుస్తాయని వివరిస్తున్నారు. కాబట్టి చలికాలంలో చెరుకును తినడం లేదా చెరుకు రసాన్ని తాగడం మంచిదంటున్నారు. అయితే అందులో ఐస్ వంటివి లేకుండా చూసుకోవాలంటున్నారు.రేగుపండ్లు: పెద్దలతో పోలిస్తే చలికాలంలో పిల్లలు తరచూ జబ్బు పడుతుంటారు. ఇందుకు వాళ్లలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉండడమే ప్రధాన కారణం! అందుకే వారిని రేగుపండ్లు తినేలా ప్రోత్సహించాలంటున్నారు నిపుణులు. ఈ పండ్లలో అధిక మొత్తంలో ఉండే విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహకరిస్తుందని, మలబద్ధకం సమస్యకు చెక్ పెడుతుందంటున్నారు. పెద్దవాళ్లలోనూ చలికాలంలో కీళ్లు పట్టేయడం వంటి సమస్యలొస్తాయని.. వాటికీ విరుగుడు రేగు పండే అంటున్నారు. ఎందుకంటే ఇందులో అధిక మొత్తంలో ఉండే క్యాల్షియం, ఫాస్ఫరస్, ఇనుము వంటి పోషకాలు ఎముకల బలాన్ని పెంచుతాయని వివరిస్తున్నారు.చింతపండు: చలికాలంలో ఎదురయ్యే అజీర్తి సమస్యలకు చింతపండును మించిన పరమౌషధం లేదంటున్నారు నిపుణులు. ఇందులో అధిక మొత్తంలో ఉండే మెగ్నీషియం, క్యాల్షియం ఎముకలకు బలాన్ని చేకూర్చుతాయని వివరిస్తున్నారు. ఇక చింతగింజలను దోరగా వేయించి పొడి చేసుకొని మజ్జిగలో కలుపుకొని తాగినా జీర్ణశక్తి మెరుగుపడుతుందంటున్నారు.ఉసిరి: చలికాలంలో విరివిగా లభించే ఉసిరి కూడా ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీన్ని నేరుగానైనా తీసుకోవచ్చని, లేదంటే ఉసిరి రసం, చ్యవన్‌ప్రాశ్, పచ్చళ్ల రూపంలో కూడా తినచ్చంటున్నారు. దీన్ని తరచూ తీసుకోవడం వల్ల చలికాలంలో ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా జాగ్రత్తపడచ్చని.. ఇక ఇందులో పుష్కలంగా ఉండే విటమిన్ సి ఇమ్యూనిటీని పెంచడంలో సహకరిస్తుందంటున్నారు. అలాగే మలబద్ధకం, ఇతర జీర్ణ సంబంధిత సమస్యలకూ ఉసిరితో చెక్ పెట్టచ్చని నిపుణులు చెబుతున్నారు.నువ్వులు: నువ్వుల్లో ఉండే అత్యవసర కొవ్వులు, క్యాల్షియం, మెగ్నీషియం వంటి పోషకాలు ఎముకలు, కీళ్లకు బలాన్నిస్తాయని, ఫలితంగా చలికాలంలో కీళ్ల నొప్పులు, ఎముక విరుపులకు చెక్ పెట్టచ్చంటున్నారు. వీటిని బెల్లంతో కలిపి ఉండలు చేసుకొని తీసుకోవడం వల్ల శరీరానికి వెచ్చదనం అందుతుందని వివరిస్తున్నారు. ఇక జీర్ణ సంబంధిత సమస్యల్ని తగ్గించడానికి, శరీరంలో రక్తహీనతను నివారించడానికి నువ్వుల్ని మించిన ఫుడ్ లేదంటున్నారు నిపుణులు.

ఇవి కూడా

చలికాలంలో ఇబ్బంది పెట్టే జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేయడానికి నెయ్యి కూడా మంచి ఆహారం అని నిపుణులు. అయితే మంచిదా కదా అని ఎక్కువ మొత్తంలో కాకుండా, మితంగా అంటే రోజుకు ఒకట్రెండు టీస్పూన్ల చొప్పున తీసుకోవడం ఉత్తమమని సూచిస్తున్నారు.చలికాలంలో లభించే చిలగడదుంప/కందగడ్డలు కూడా మలబద్ధకాన్ని దూరం చేయడంతో పాటు.. ఇమ్యూనిటీని పెంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయంటున్నారు. కాబట్టి వీటిని కూడా ఆహారంలో చేర్చుకోమని సలహా ఇస్తున్నారు.ఖర్జూరాలను రోజూ తీసుకోవడం వల్ల చర్మానికి తేమ అందుతుందని.. తద్వారా చర్మం పొడిబారకుండా జాగ్రత్తపడవచ్చంటున్నారు నిపుణులు.పీచు పదార్థం పుష్కలంగా ఉన్న చిరుధాన్యాలను చలికాలంలో రోజూ తీసుకోవడం వల్ల శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవచ్చని నిపుణులు వివరిస్తున్నారు.

పాతికేళ్లకే బట్టతల భయం ఎందుకు మీ శరీరంలో దాగున్న అసలు సమస్యలు ఇవే

ఆహార లోపాలు, హార్మోన్ల అసమతుల్యత వల్లే జుట్టు రాలుడు

పెళ్లిళ్ల సమయంలో ఒత్తిడితో జుట్టు సమస్యలు మరింత తీవ్రం

ఐరన్, బి12, డి3, థైరాయిడ్ స్థాయిలపై రక్త పరీక్షలు అవసరం

స్త్రీ, పురుషుల్లో హార్మోన్ల తేడాలు బట్టతలకు ప్రధాన హేతువు

కఠినమైన రసాయన ఉత్పత్తులు, హీట్ ట్రీట్‌మెంట్లు నివారిస్తే మేలు



ఒకప్పుడు జుట్టు రాలడం, బట్టతల సమస్యలు నడివయసు దాటిన వారిలోనే ఎక్కువగా కనిపించేవి. కానీ నేడు ఇరవైలు, ముప్పైల్లోనే తలపైన జుట్టు పల్చబడిపోవడం, బట్టతల లక్షణాలు కనిపించడం సర్వసాధారణమైపోయింది. ముఖ్యంగా పెళ్లిళ్లకు సిద్ధమయ్యే యువతీయువకుల్లో ఈ ఆందోళన మరింత పెరిగిపోతోంది. కేవలం వయసు పెరగడం వల్లే కాకుండా జీవనశైలి, శరీరంలోని అంతర్గత సమస్యల కలయిక వల్లే చిన్న వయసులోనే జుట్టు ఊడిపోయి బట్టతల దిశగా దారితీస్తోందని డెర్మటాలజిస్ట్‌లు విశ్లేషిస్తున్నారు.

చిన్న వయసులోనే జుట్టు రాలడానికి కారణాలు

ఆహారంలో పోషకాల లోపం, హార్మోన్ల అసమతుల్యత, తరచూ హెయిర్ స్టైలింగ్ చేసుకోవడం జుట్టు తీవ్రంగా రాలడానికి ప్రధాన కారణాలు. వివాహ సన్నాహాల సమయంలో ఒత్తిడి తారస్థాయికి చేరడం వల్ల ఎక్కువ మొత్తంలో వెంట్రుకలు రాలిపోతుంటాయి. వీటితో పాటు వంశపారపర్యంగా వచ్చే జన్యుపరమైన అంశాలు, నిరంతరం ఎదురయ్యే వాయు కాలుష్యం, జుట్టు తత్వానికి సరిపడని రసాయన ఆధారిత ఉత్పత్తుల వాడకం వల్ల చిన్న వయసులోనే కుదుళ్లు బలహీనపడతాయి.

శరీరంలో అసలేం జరుగుతుంది

జుట్టు రాలడం మొదలవగానే సొంత చిట్కాలతో కాలయాపన చేయొద్దు. ముందుగా నిపుణులను సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరి అని వైద్యులు సూచిస్తున్నారు. శరీరంలో ఐరన్, ఫెర్రిటిన్, విటమిన్ బి12, విటమిన్ డి3 వంటి కీలక పోషకాల స్థాయిలు ఎలా ఉన్నాయో తెలుసుకోవాలి. అలాగే హార్మోన్ల అసమతుల్యత కూడా బట్టతలకు ప్రధాన కారణమవుతుంది. స్త్రీలలో పురుష హార్మోన్లు పెరగడం, పురుషుల్లో ప్రొలాక్టిన్ లేదా స్త్రీ హార్మోన్లు పెరగడం, ఇద్దరిలోనూ థైరాయిడ్ సమస్యలు తలెత్తడం వల్ల కుదుళ్లు దెబ్బతింటాయి. వీటితో పాటు శరీరంలో అంతర్గత వాపును సూచించే ఇన్‌ఫ్లమేటరీ మార్కర్లను కూడా పరిశీలించి, కారణాన్ని బట్టి చికిత్స తీసుకోవాలి.

కుదుళ్లను కాపాడుకోవడానికి ఏం చేయాలి

స్కాల్ప్ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, తలలో రక్తప్రసరణను మెరుగుపరచడం వల్ల పోషకాలు నేరుగా జుట్టు కుదుళ్లకు అందుతాయని డాక్టర్ శెట్టి వివరిస్తున్నారు. ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని రోజూ తీసుకోవడం, తలకు తేలికపాటి మైల్డ్ షాంపూలను మాత్రమే వాడటం అలవాటు చేసుకోవాలి. కుదుళ్లకు నూనె పెట్టి నెమ్మదిగా మర్దనా చేయడం, తగినంత నీరు తాగడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా జుట్టు రాలడాన్ని అడ్డుకోవచ్చు. జుట్టును దెబ్బతీసే కఠినమైన రసాయన ఉత్పత్తులు, అధిక ఉష్ణోగ్రతతో చేసే హెయిర్ ట్రీట్‌మెంట్లకు ఎంత దూరంగా ఉంటే కుదుళ్లు అంత ఆరోగ్యంగా ఉంటాయి.

పాంక్రియాటిక్ క్యాన్సర్‌కు మాత్ర.. క్లినికల్ ట్రయల్స్‌లో సంచలన ఫలితాలు



వైద్య రంగంలో అత్యంత ప్రమాదకరమైనదిగా భావించే పాంక్రియాటిక్ (క్లోమ గ్రంథి) క్యాన్సర్ చికిత్సలో సరికొత్త ఆశాకిరణం వెలుగుచూసింది. రెవల్యూషన్ మెడిసిన్స్ సంస్థ అభివృద్ధి చేసిన ‘దరాక్సాన్‌రాసిబ్’ (మార్కెట్ పేరు రాసోంక్) అనే సరికొత్త మాత్ర క్లినికల్ ట్రయల్స్‌లో అద్భుతమైన ఫలితాలను కనబరుస్తోంది. ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ రోగులకు ఈ ఔషధం సంజీవనిలా పనిచేస్తోందని పరిశోధకులు వెల్లడించారు.సాధారణంగా పాంక్రియాటిక్ క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించడం చాలా కష్టం. ఈ క్యాన్సర్ బారిన పడిన వారిలో మరణాల రేటు అత్యధికంగా దాదాపు 98 శాతంగా ఉంటోంది. వ్యాధి నిర్ధారణ జరిగిన తర్వాత రోగులు కొద్ది నెలలు మాత్రమే జీవించగలుగుతారు. ఇలాంటి క్లిష్టమైన పరిస్థితుల్లో, రోజువారీగా తీసుకునే ఈ మాత్ర ఆయుష్షును పెంచడంలో కీలక పాత్ర పోషిస్తోంది. గతంలో నిర్వహించిన ఫేజ్-3 ట్రయల్స్‌లో, వ్యాధి తీవ్రత పెరిగిన రోగుల సగటు జీవన కాలాన్ని ఇది 6.6 నెలల నుంచి ఏకంగా 13.2 నెలలకు పెంచింది. రోగుల ఆయుష్షు దాదాపు రెట్టింపు కావడంతో అమెరికా ఔషధ నియంత్రణ సంస్థ ఇప్పటికే దీనికి ఆమోదం తెలిపింది.తాజాగా బార్సిలోనాలో నిర్వహించిన వైద్య సదస్సులో ఈ ఔషధానికి సంబంధించిన ఫేజ్ 1/2 ట్రయల్స్ ఫలితాలను పరిశోధకులు సమర్పించారు. కొత్తగా క్యాన్సర్ నిర్ధారణ అయిన రోగులకు కీమోథెరపీతో కలిపి దరాక్సాన్‌రాసిబ్ మాత్రను మొదటి దశ చికిత్సగా అందించారు. ఇందులో అనూహ్యమైన ఫలితాలు వెలుగుచూశాయి. చికిత్స తీసుకున్న వారిలో దాదాపు 90 శాతం మందిలో కణితి పెరుగుదల పూర్తిగా నిలిచిపోయింది. సుమారు 60 శాతం మంది రోగుల్లో కణితులు గణనీయంగా కుంచించుకుపోవడమో లేదా పూర్తిగా కనుమరుగవ్వడమో జరిగింది. అంతేకాకుండా, ప్రతి 12 మందిలో ఒకరికి (సుమారు 8 శాతం మందికి) స్కానింగ్ పరీక్షల్లో క్యాన్సర్ ఆనవాళ్లు కూడా పూర్తిగా కనిపించకుండా పోవడం విశేషం.ఈ ఔషధం పనిచేసే విధానం కూడా ఎంతో ప్రత్యేకమైనది. మెజారిటీ పాంక్రియాటిక్ క్యాన్సర్లు ‘కేఆర్ఏఎస్’ అనే జన్యు ఉత్పరివర్తనాల (మ్యుటేషన్లు) కారణంగా వస్తాయి. శరీర కణాల పెరుగుదలను నియంత్రించే స్విచ్ లాగా ఈ కేఆర్ఏఎస్ ప్రొటీన్ పనిచేస్తుంది. అయితే మ్యుటేషన్ జరగడం వల్ల ఆ స్విచ్ నిరంతరం ‘ఆన్’ మోడ్‌లోనే ఉండిపోయి, క్యాన్సర్ కణాలు నియంత్రణ లేకుండా పెరిగిపోతాయి. దరాక్సాన్‌రాసిబ్ ఈ లోపభూయిష్టమైన ప్రొటీన్లను లక్ష్యంగా చేసుకుని, ఆ స్విచ్‌ను ‘ఆఫ్’ చేసి కణాల ఎదుగుదలను అడ్డుకుంటుంది.సాధారణ కీమోథెరపీతో పోలిస్తే ఈ మాత్ర వల్ల సైడ్ ఎఫెక్ట్స్ తక్కువగా ఉండటంతో పాటు రోగులు ఎక్కువ కాలం జీవించేందుకు దోహదపడుతోందని నిపుణులు పేర్కొంటున్నారు. అయితే, ఈ ఔషధం వల్ల వ్యాధి పూర్తిగా నయమవుతుందా లేదా దీని ప్రభావం ఎంత కాలం కొనసాగుతుంది అనే విషయాలపై మరింత స్పష్టత రావాల్సి ఉంది. అయినప్పటికీ, ఇప్పటివరకు ఎదురైన సవాళ్లను అధిగమిస్తూ వచ్చిన ఈ ప్రాథమిక ఫలితాలు క్యాన్సర్ చికిత్సారంగంలో ఒక సరికొత్త విప్లవానికి నాంది పలికాయని వైద్య నిపుణులు భావిస్తున్నారు.

డెంగ్యూకి చెక్.. 2027లో భారత్‌లో తొలి వ్యాక్సిన్ ‘క్విడెంగా’ విడుదల



దేశంలో డెంగ్యూ మహమ్మారిని ఎదుర్కొనే దిశగా కీలక ముందడుగు పడింది. భారత్‌లో తొలి డెంగ్యూ వ్యాక్సిన్‌గా ‘క్విడెంగా’కు అనుమతులు లభించాయి. జపాన్‌కు చెందిన టకెడా ఫార్మా సంస్థ అభివృద్ధి చేసిన ఈ టీకా, 2027 ప్రథమార్ధంలో డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ భాగస్వామ్యంతో ప్రైవేట్ మార్కెట్లో అందుబాటులోకి రానుంది.భారత్‌లో డెంగ్యూ కేసుల సంఖ్య ఏటా లక్షల్లో నమోదవుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సీడీఎస్‌సీవో) 2026 జులైలోనే ఈ వ్యాక్సిన్‌కు మార్కెటింగ్ అధికారాన్ని మంజూరు చేసింది. డెంగ్యూలోని నాలుగు రకాల సెరోటైప్‌ల నుంచి రక్షణ కల్పించేలా ఈ టెట్రావాలెంట్ లైవ్-అటెన్యూటెడ్ వ్యాక్సిన్‌ను రూపొందించారు. 4 నుంచి 60 ఏళ్ల వయసు వారికి మూడు నెలల వ్యవధిలో రెండు డోసులుగా ఈ టీకాను ఇస్తారు. గతంలో డెంగ్యూ సోకిందా లేదా అనే దానితో సంబంధం లేకుండా ఈ వ్యాక్సిన్ తీసుకోవచ్చు.క్లినికల్ ట్రయల్స

ఏపీ ప్రజలకు గుడ్ న్యూస్.. అందుబాటులోకి మరో వందే భారత్ ట్రైన్..!



రైల్వే శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పింది. ఏపీకి మరో వందే భారత్ రైలు రాబోతోంది. కేంద్ర రైల్వే శాఖకు ఏపీ సీఎం నుంచి పలువురు ఎంపీల ప్రతిపాదనల మేరకు వందే భారత్ రైలు నడిపేందుకు రైల్వే శాఖ సిద్ధమైంది. ఈ వందే భారత్ ట్రైన్ విశాఖపట్నం నుంచి తిరుపతి మధ్య నడవనుంది. విశాఖ నుంచి పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా ఈ రైలు నడపనున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. విశాఖ నుంచి ప్రస్తుతం నాలుగు వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. విశాఖపట్నం-సికింద్రాబాద్ మధ్య రెండు, భువనేశ్వర్‌కు ఒకటి, దుర్గ్‌కు మరొకటి నడుస్తున్నాయి. తిరుపతి, బెంగళూరు నగరాలకు కూడా విశాఖ నుంచి వందేభారత్ రైళ్లు నడపాలని సీఎం చంద్రబాబుతో సహా పలువురు ఎంపీలు రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేశారు. కొద్ది రోజులుగా విశాఖ నుంచి తిరుపతి మీదుగా బెంగళూరుకు వందే భారత్ స్లీపర్ కేటాయింపు పైన చర్చ జరిగిన సంగతి తెలిసిందే. ఈ రైలుకు మరింత సమయం పట్టే అవకాశం ఉండటంతో డే టైమింగ్స్ లో విశాఖ నుంచి తిరుపతికి వందేభారత్ ఏర్పాటు చేయాలనే నిర్ణయానికి వచ్చింది రైల్వే. వచ్చే ఏడాదిలో విశాఖ నుంచి తిరుపతి మీదుగా బెంగళూరుకు రాత్రి వేళల్లో వందేభారత్ స్లీపర్ నడిచే అవకాశం కనిపిస్తోంది. భారత సెమీ కండక్టర్ హబ్‌గా తిరుపతి.. 5 వేల ఎకరాల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి కేంద్రం నయా ప్లాన్.. విశాఖ నుంచి తిరుపతి వందేభారత్ రైలు హాల్టింగ్ స్టేషన్లతో పాటుగా టైమింగ్స్ కు సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. పలు నివేదికల ప్రకారం ఈ వందే భారత్ విశాఖలో స్టార్ట్ అయి సామర్లకోట, రాజమండ్రి, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు స్టేషన్ల ఆగే అవకాశం ఉంది. ఈ ట్రైన్ విశాఖపట్నం నుంచి ఉదయం 5.35 గంటలకు బయల్దేరి 7 గంటలకు సామర్లకోట, 7.40 గంటలకు రాజమండ్రి, 9.30 గంటలకు విజయవాడ, 10.55 గంటలకు ఒంగోలు, 12.15 గంటలకు నెల్లూరు మీదుగా మధ్యాహ్నం 2.10 గంటలకు తిరుపతి చేరుకునే అవకాశం ఉంది. తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 2.55 గంటలకు తిరుపతిలో బయల్దేరి సాయంత్రం 4.48 గంటలకు నెల్లూరు, 6.08 గంటలకు ఒంగోలు, రాత్రి 7.25 గంటలకు విజయవాడ, 9.23 గంటలకు రాజమండ్రి, 10.03 గంటలకు సామర్లకోట మీదుగా రాత్రి 11.30 గంటలకు విశాఖపట్నానికి చేరుకోనుంది. కాగా ఏపీ నుంచి ఇప్పటికే ఒక వందే భారత్ స్లీపర్ ట్రైన్ నడుస్తోంది. ముంబై, బెంగళూరు మధ్య నడిచే వందే భారత్ స్లీపర్ ఏపీలోని అనంతపురం, గుంతకల్లు రైల్వే స్టేషన్లలో ఆగుతుంది.

డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

మెగాస్టార్ చిరంజీవి ఆస్తుల విలువ ఎంతో తెలుసా..!



తెలుగు వెండి తెరను ఏలుతున్న మెగాస్టార్ చిరంజీవి జీవితం నిజంగా అందరికీ ఆదర్శం. ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండా సినిమాల్లోకి వచ్చిన ఆయన.. ఒక్కో మెట్టు ఎక్కుతూ మెగాస్టార్ గా ఎదిగారు. ఇప్పుడు తెలుగు సినీ పరిశ్రమకు పెద్ద దిక్కుగా మారారు. ఆయనకు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశమంతా ఫ్యాన్స్ ఉన్నారు. చిరు క్రమ శిక్షణతో సినీ ఇండస్ట్రీలో పెద్ద స్థాయికి ఎదిగారు. ఆయన సేవ గుణంలో కూడా అందరిని మించి పోయారు. చిరంజీవి బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ ఎంతో మందికి సాయం చేశారు. కరోనా సమయంలో సినీ కళాకారులను ఆదుకున్నారు. చిరంజీవి సినిమాల్లోనే కాదు ఆర్థిక క్రమశిక్షణలో కూడా ముందున్నారు. చిరుకు భారీగానే ఆస్తులు ఉన్నట్లు తెలుస్తోంది. పలు నివేదికలు, వివిధ జాతీయ మీడియా కథనాల ప్రకారం మెగాస్టార్ చిరంజీవి ఆస్తి విలువ 1,650 కోట్ల నుంచి రూ. 1,750 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేశారు. ఇది అధికారిక ధృవీకరణ కాదు. చిరు ఆస్తులలో ప్రధాన భాగం రియల్ ఎస్టేట్ రంగానికి చెందిందిగా ఉంది. హైదరాబాద్‌లోని అత్యంత ప్రతిష్టాత్మక ప్రాంతమైన జూబ్లీహిల్స్‌లో ఆయనకు ఒక విలాసవంతమైన విల్లా ఉన్నట్లు తెలిసింది. ఈ భవనం విలువ దాదాపు రూ. 28 కోట్ల పైచిలుకు ఉన్నట్లు అంచనా. దీనితో పాటు బెంగళూరు సహా పలు నగరాలలో ఉన్న విలువైన స్థిరాస్తులు ఉన్నాయి. హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో భూములు ఉన్నట్లు సమాచారం. రాత్రికి రాత్రే కోటీశ్వరులైన ఉద్యోగులు.. వారి తలరాతను మార్చిన కంపెనీ షేర్లు.. చిరంజీవికి ఖరీదైన లగ్జీరి కార్లు ఉన్నాయి. ఆయన గ్యారేజ్‌లో అత్యంత ఖరీదైన రోల్స్ రాయిస్ ఫాంటమ్‌తో పాటు రేంజ్ రోవర్, టయోటా ల్యాండ్ క్రూజర్, మెర్సిడెస్ బెంజ్ వంటి మోడళ్లు ఉన్నట్లు తెలుస్తోంది. వ్యక్తిగత ప్రయాణాల కోసం ప్రైవేట్ జెట్ విమానం ఉందనే ప్రచారం ఉన్నప్పటికీ, దానికి సంబంధించిన వివరాలు అధికారికంగా ధృవీకరించలేదు. ఆయన ఆస్తిలో ప్రతి భాగం ఆయన కష్టార్జితమే. సాధారణ స్థాయి నుంచి ఆయన మెగాస్టార్ రేంజ్ కు ఎదిగారు. చిరుతో పాటు ఆయన కుమారుడు రామ్ చరణ్ కూడా భారీగానే ఆస్తులున్నట్లు పలు నివేదికలు పేర్కొంటున్నాయి. మెగా కోడలు ఉపాసనకు కూడా భారీగా ఆస్తులున్నట్లు సమాచారం. ఇక టాలీవుడ్ పరంగా చూస్తే.. అక్కినేని నాగార్జున రూ.5,000 వేల కోట్లతో మొదటి స్థానంలో ఉన్నారు. మెగాస్టార్ చిరంజీవి రూ .1,700, దగ్గుబాటి వెంకటేశ్ రూ. 1,650 కోట్లు, రామ్ చరణ్ రూ.1,400 కోట్లు ఆస్తులతో తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. తెలుగు నటుడు అక్కినేని నాగార్జునకు ఎంటర్‌టైన్‌మెంట్ వ్యాపారాలు, క్రీడా పెట్టుబడులతో సంబంధం ఉన్నట్లు గతంలోనే వార్తలు వచ్చాయి. ఆయన బిగ్‌బాస్, మీలో ఎవరు కోటిశ్వరుడు వంటి కార్యక్రమాలను నిర్వహించడం, జడ్జిగా వ్యవహరించడం, టెలివిజన్ ప్రాజెక్టుల్లో పాల్గొనడం ద్వారా పారితోషికం తీసుకుంటున్నారు. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

పీఎం కిసాన్ డబ్బులు పడలేదా.. అయితే ఈ నాలుగు పనులు ఇప్పుడైనా చేయండి..



కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన 25వ విడత ఆర్థిక సహాయం విడుదల కావడానికి ముందే రైతులు అప్రమత్తం కావాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. ఎటువంటి ఆటంకం లేకుండా నేరుగా బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ కావాలంటే, లబ్ధిదారులు ముందుగా తమ అర్హత, స్థితిని తనిఖీ చేసుకోవడం అత్యవసరం. అసంపూర్తి ఇ-కేవైసి ఆధార్-బ్యాంకు వివరాల మధ్య వ్యత్యాసాలు, పెండింగ్‌లో ఉన్న భూమి ధృవీకరణ లేదా రైతు నమోదు లోపాల కారణంగా చాలా మంది రైతులకు వాయిదా సొమ్ము నిలిచిపోయే ప్రమాదం ఉంది.పీఎం కిసాన్ 25వ విడత సాయం అందాలంటే ప్రతి లబ్ధిదారుడు ఆరు కీలక అంశాలను తప్పనిసరిగా సరిచూసుకోవాలి. డిసెంబర్ లో రైతు భరోసా.. బ్యాంకుల నుంచి రుణం తీసుకోనున్న ప్రభుత్వం..! మొదటిది ఇ-కేవైసి .. ఈ పథకంలో నమోదైన రైతులందరూ దీనిని పూర్తి చేయడం తప్పనిసరి. రెండవది భూమి అనుసంధానం రైతు పేరు మీద ఉన్న వ్యవసాయ భూమి రికార్డుల ధృవీకరణ పూర్తయి ఉండాలి. మూడవది రైతుల రిజిస్ట్రీ ఇందులో రైతు వివరాలు ఎటువంటి పొరపాట్లు లేకుండా అప్‌డేట్ అయి ఉండాలి. వచ్చే నెలలో యాసంగి రైతు భరోసా.. ఏ తేదీనా అంటే..! నాల్గవది బ్యాంకు ఖాతా వివరాలు.. దరఖాస్తులో ఇచ్చిన బ్యాంకు ఖాతా నంబర్, ఐఎఫ్ఎస్సీ కోడ్ సరైనవై ఉండటంతో పాటు ఆ ఖాతా యాక్టివ్‌గా ఉండాలి. ఐదవది ఆధార్ అనుసంధానం బ్యాంకు ఖాతాకు ఆధార్ కార్డు లింక్ అయి, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ సదుపాయం ప్రారంభమై ఉండాలి. ఆరవది లిలియాక్టివ్ మొబైల్ నంబర్‌లి-ఆధార్‌తో అనుసంధానించబడిన మొబైల్ నంబర్ పనిచేస్తూ ఉండాలి. రైతులు తమ లబ్ధిదారుడి స్థితిని సులభంగా ఆన్‌లైన్‌లో తనిఖీ చేసుకోవచ్చు. ఇందుకోసం ముందుగా అధికారిక పోర్టల్ జూఎఎఅఅ.స్వశేజ.అఅ ను సందర్శించి, హోమ్ పేజీలోని 'ఫార్మర్స్ కార్నర్' విభాగంలోకి వెళ్లాలి. అక్కడ కనిపించే 'మీ స్థితిని తెలుసుకోండి' అనే ఎంపికపై క్లిక్ చేసి, మీ రిజిస్ట్రేషన్ నంబర్ లేదా ఆధార్ వివరాల ద్వారా లాగిన్ అవ్వాలి. తెరపై మీ స్థితిగతులు కనిపిస్తాయి. అందులో ఇ-కేవైసి, ల్యాండ్ సీడింగ్ లేదా ఆధార్ బ్యాంక్ సీడింగ్ వద్ద 'నో' అని ఉన్నా, మరేదైనా లోపం కనిపించినా వెంటనే సరిదిద్దుకోవాలి.ఁశేబ ఖిఎ ఖశ్రీంశీ శ్రీఅనెవ రాత్రికి రాత్రే కోటీశ్వరులైన ఉద్యోగులు.. వారి తలరాతను మార్చిన కంపెనీ షేర్లు.. ఇక ఆన్‌లైన్‌లో ఇ-కేవైసి పూర్తి చేయాలనుకునే రైతులు అదే పోర్టల్‌లోని ఫార్మర్స్ కార్నర్‌లో 'వ-ఖ్‌జ' ఆప్షన్‌ను ఎంచుకోవాలి. అనంతరం మీ 12 అంకెల ఆధార్ నంబర్‌ను నమోదు చేసి సెర్చ్ చేయాలి. మీ ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీని ఎంటర్ చేసి ధృవీకరించడం ద్వారా ఇ-కేవైసి ప్రక్రియ పూర్తవుతుంది. ఒకవేళ ఆన్‌లైన్‌లో స్వయంగా చేసుకోవడం వీలుకాకపోతే, రైతులు తమ సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ లేదా మీ-సేవ కేంద్రాలను సందర్శించి బయోమెట్రిక్ ద్వారా ఇ-కేవైసి, ఇతర సవరణలను పూర్తి చేసుకోవచ్చు.

డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

టీసీఎస్ అయ్యప్ప మాల: ఉద్యోగికి షాక్...అసలు ఏం జరిగింది



ప్రముఖ ఐటీ సంస్థ టీసీఎస్‌లో మతపరమైన వివాదాలు తర్వాత ఒకటి చోటుచేసుకుంటున్నాయి. ఇటీవలే నాసిక్ ఆఫీసులో మత మార్పిడుల ఆరోపణలతో పెద్ద దుమారం రేగింది. ఇప్పుడు తాజాగా తెలంగాణలోని టీసీఎస్ కార్యాలయంలో మరో కొత్త వివాదం మొదలైంది. రంగారెడ్డి జిల్లా ఆదిభట్లలోని టీసీఎస్ ఆఫీస్ ముందు నిన్న అయ్యప్ప భక్తులు, హిందూ సంఘాల కార్యకర్తలు ఒక్కసారిగా ఆందోళనకు దిగారు. ఈ ఘటన అక్కడ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. నిరసనకారులు టీసీఎస్ కార్యాలయ సెక్యూరిటీ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. దీనికి సంబంధించిన వీడియో ఒకటి ఇంటర్నెట్‌లో వైరల్ కావడంతో ఈ ఘటన కలకలం రేపింది. శబరిమల అయ్యప్ప దీక్ష తీసుకున్న ఓ ఉద్యోగిని ఆఫీసులోకి అనుమతించకపోవడమే ఈ నిరసనకు కారణం. ఇంతకీ అసలు ఏం జరిగిందంటే..కుప్పకూలుతున్న బంగారం ధరలు.. ఇప్పుడే కొనేయాలా..! మనీశ్ అనే ఉద్యోగి గత రెండేళ్లుగా టీసీఎస్‌లో పనిచేస్తున్నారు. తాను అయ్యప్ప దీక్ష తీసుకుంటున్నట్లు రెండు నెలల ముందే టీసీఎస్ యాజమాన్యానికి, తన టీమ్ మేనేజర్‌కు సమాచారం ఇచ్చానని ఆయన చెబుతున్నారు. ఈ క్రమంలో, నిన్న అయ్యప్ప మాల ధరించి నల్ల చొక్కా కండువా, పంచెతో సంప్రదాయ దుస్తుల్లో ఆఫీసుకు వచ్చానని మనీశ్ తెలిపారు. అయితే, కంపెనీ డ్రెస్ కోడ్ పాటించడం లేదంటూ సెక్యూరిటీ సిబ్బంది తనను లోపలికి అనుమతించలేదని ఆయన ఆరోపించారు. కుప్పకూలిన బంగారం ధరలు.. వారం రోజుల్లో రూ.10 వేలు తగ్గుదల..! డ్రెస్ కోడ్ పాటించని ఇతర ఉద్యోగులను అనుమతించినప్పుడు, అయ్యప్ప మాల వేసుకున్న తనను మాత్రమే ఎందుకు అడ్డుకుంటున్నారో అర్థం కావడం లేదని మనీశ్ వాపోయారు. అంతేకాకుండా, తన పై అధికారి సికందర్ షా తనపై వివక్ష చూపిస్తున్నారని మనీశ్ ఆరోపించారు. తనను లోపలికి రాకుండా అడ్డుకోవడం వెనుక ఆయనే కారణమని కూడా పేర్కొన్నారు. టీసీఎస్ ఆఫీస్ ముందు నిరసనలు, వీడియోలు వైరల్ కావడంతో ఈ వివాదం పెద్దదైంది. దీంతో పోలీసులు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. పోలీసుల విచారణలో మనీశ్ అయ్యప్ప మాల ధరించడం సమస్య కాదని, అతను పంచె కట్టుకుని రావడం వల్లే ఈ సమస్య తలెత్తిందని తేలింది. ఐటీ షేర్లు కుప్పకూలాయి, మీ ఉద్యోగం సేఫేనా టీసీఎస్ విదేశీ క్లయింట్లతో పనిచేస్తుంది కాబట్టి, ఈ సంప్రదాయ దుస్తులు, సంస్కృతి వారికి అర్థం కాకపోవచ్చని, అందుకే ప్యాంటు వేసుకుని రమ్మని హెచ్‌ఆర్ అధికారులు మనీశ్‌ను కోరారని ఓ సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. అయితే, లోపలికి అనుమతి లేదని తప్పుగా అర్థం చేసుకున్నారని, ఇది మతపరమైన లేదా హిందూ-ముస్లిం సమస్య కాదని పోలీసులు మీడియాకు స్పష్టం చేశారు. ఈ ఘటనపై మనీశ్ గానీ, టీసీఎస్ యాజమాన్యం గానీ పోలీస్ స్టేషన్‌లో ఎలాంటి ఫిర్యాదు చేయలేదని కూడా వారు వివరించారు. ప్రస్తుతం ఆదిభట్ల టీసీఎస్ కార్యాలయం యథావిధిగా పనిచేస్తోంది.

డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

యుఎస్ కొంపలు ముంచిన ఏఐ.. రూ. 560 లక్షల కోట్లు నష్టం..

కుప్పకూలిన వాల్ స్ట్రీట్



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంపెనీల వ్యాపార వృద్ధి, భారీ పెట్టుబడుల రాబడిపై మదుపర్లలో పెరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో అమెరికా స్టాక్ మార్కెట్లో భారీ అమ్మకాల సునామీ చెలరేగింది. గత వారం రోజుల వ్యవధిలోనే యూఎస్ స్టాక్ మార్కెట్ సంపద దాదాపు 6 ట్రిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో సుమారు రూ. 560 లక్షల కోట్లు) ఆవిరైపోయింది.ఈ వరుస నష్టాలతో బెంచ్‌మార్క్ ఎస్&పి 500 500) సూచీ వరుసగా ఏడు ట్రేడింగ్ సెషన్ల పాటు క్షీణించింది. 2020 తర్వాత ఈ సూచీ ఇంత సుదీర్ఘ కాలం పాటు వరుసగా పతనమవడం ఇదే మొదటిసారి. రికార్డు గరిష్ఠాల నుండి ఎస్&పి 500 మరియు డౌ జోన్స్ సూచీలు 10 శాతం మేర పడిపోవడంతో మార్కెట్లు అధికారికంగా 'దిద్దుబాటు' దశలోకి ప్రవేశించాయి. శుక్రవారం (నవంబర్ 20, 2026) ట్రేడింగ్‌లో అమ్మకాల ఒత్తిడి మరింత తీవ్రమైంది. ఇటీవల భారీగా పెరిగిన ఏఐ స్టాక్‌లలో మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడంతో పాటు, ఆంథ్రోపిక్ ఐపీఓ లిస్టింగ్ అనంతర పనితీరు మదుపర్లను ఉత్తేజపరచడంలో విఫలమవడం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఫలితంగా నాస్‌డాక్ కాంపోజిట్ సూచీ 5.28 శాతం కుప్పకూలి 22,617.73 పాయింట్ల వద్ద ముగిసింది; 2026 సంవత్సరంలో ఈ సూచీకి ఇదే అతిపెద్ద ఒక్కరోజు నష్టం కాగా, గత ఆరేళ్లలో అత్యంత దారుణమైన వారపు పనితీరుగా నమోదైంది. ట్రంప్ ఓడితే ఇలా ఉంటుందా.. ఒక్కసారిగా దూసుకెళ్లిన యుఎస్ స్టాక్ మార్కెట్..ఎంతలా అంటే.. ఇక ఎస్&పి 500 3.7 శాతం నష్టంతో 6,910.39 వద్ద, డౌ జోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ 949.73 పాయింట్లు (1.93 శాతం) క్షీణించి 48,147.33 వద్ద ముగిశాయి. మరోవైపు నాస్‌డాక్ 100 ఏకంగా 5.6 శాతం పతనమై.. ఇంట్రాడే ట్రేడింగ్‌లో తన ఇటీవలి గరిష్ఠ స్థాయి నుండి 20 శాతం క్షీణించడం ద్వారా ఇంట్రాడే బేర్ మార్కెట్‌లోకి జారుకుంది. మార్చి 2020 తర్వాత నాస్‌డాక్ 100కి ఇదే అత్యంత దారుణమైన వారం. ఈ భారీ పతనానికి ప్రధానంగా ఏఐ రంగంపై మదుపర్ల దృక్పథం మారడమే కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. టెక్ కంపెనీలు ఏఐ మౌలిక సదుపాయాలపై అమితంగా ఖర్చు చేస్తున్నప్పటికీ, డేటా సెంటర్ల నిర్మాణంలో మందకొడితనం, కొత్త ప్రాజెక్టులకు నిధుల లభ్యత పరిమితంగా ఉండటం వంటి అంశాలు భవిష్యత్ ఆదాయ అంచనాలపై నీలినీడలు కమ్ముకునేలా చేస్తున్నాయి. మార్కెట్లో భయాందోళనలను కొలిచే వోలటిలిటీ ఇండెక్స్ ఏప్రిల్ 2025 తర్వాత అత్యధిక స్థాయికి చేరుకోవడంతో, మదుపర్లు రిస్క్ ఉన్న ఈక్విటీలను విక్రయించి సురక్షిత పెట్టుబడి సాధనాలైన ప్రభుత్వ బాండ్లు, కరెన్సీల వైపు మళ్లుతున్నారు. అమెరికా మార్కెట్ల సెగ అంతర్జాతీయంగా విస్తరించి విలువైన లోహాలు, బిట్‌కాయిన్, వర్ధమాన మార్కెట్లను సైతం పతనం దిశగా నడిపించింది. ఈ పరిణామాల నేపథ్యంలో డిసెంబర్ సమావేశంలో యూఎస్ ఫెడరల్ రిజర్వ్ 0.25 శాతం వడ్డీ రేటును పెంచే అవకాశాన్ని ట్రేడర్లు పూర్తిగా తోసిపుచ్చుతున్నారు. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లోనూ ఎంపిక చేసిన విభాగాలలో పెట్టుబడి అవకాశాలు ఉన్నాయని ట్రెజరీ పార్టనర్స్ నిపుణుడు రిచర్డ్ సాపర్‌స్టీన్ అభిప్రాయపడ్డారు. ఇప్పటికే భారీ డేటా సెంటర్లను కలిగి ఉన్న 'హైపర్‌స్కేలర్' క్లౌడ్ కంపెనీలకు, కొత్త డేటా సెంటర్ల నిర్మాణ మందగమనం సాపేక్షంగా ప్రయోజనం చేకూరుస్తుందని, అలాగే పెరుగుతున్న సైబర్ ముప్పుల దృష్ట్యా సైబర్ సెక్యూరిటీ కంపెనీలకు డిమాండ్ పెరుగుతుందని ఆయన విశ్లేషించారు. మరోవైపు, ఈ మార్కెట్ దిద్దుబాటు దీర్ఘకాలిక ఆర్థిక మాంద్యానికి దారితీయకపోవచ్చని మోర్గాన్ స్టాన్లీకి చెందిన క్రిస్ లార్కిన్ భరోసా ఇచ్చారు. 1983 నుండి ఇప్పటివరకు రికార్డు గరిష్ఠాల నుండి జరిగిన 15 మార్కెట్ దిద్దుబాట్లలో కేవలం ఐదు మాత్రమే బేర్ మార్కెట్లుగా మారాయని, కాబట్టి ప్రస్తుత పతనాన్ని సుదీర్ఘ మాంద్యంగా భావించడం తొందరపాటు అవుతుందని ఆయన స్పష్టం చేశారు.

డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

హైదరాబాద్ రియల్ ఎస్టేట్.. అమ్ముడుపోకుండా మిగిలిపోతున్న వేలాది ఫ్లాట్లు

కారణం ఏంటంటే..



దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఒకటైన హైదరాబాద్ నివాస స్థిరాస్తి మార్కెట్ ఇప్పుడు తీవ్రమైన సరఫరా-డిమాండ్ అసమతుల్యతను ఎదుర్కొంటోంది. కొనుగోలుదారుల డిమాండ్ కంటే బిల్డర్లు అత్యధిక సంఖ్యలో కొత్త ప్రాజెక్టులను ప్రారంభిస్తుండటంతో నగరంలో అమ్ముడుపోని గృహాల నిల్వ ఆందోళనకర స్థాయికి చేరుకుంది. తాజా గణాంకాల ప్రకారం.. హైదరాబాద్‌లో ఏకంగా 1,42,700 నివాస గృహాలు అమ్ముడుపోకుండా నిలిచిపోయాయి. గత ఏడాదితో పోలిస్తే ఇది 21 శాతం పెరుగుదలను సూచిస్తోంది. కొత్త ప్రాజెక్టుల ప్రారంభాలకు, వాస్తవ అమ్మకాలకు మధ్య అంతరం నానాటికీ పెరుగుతోంది. 2026 మొదటి ఆరు నెలల కాలంలో బిల్డర్లు నగరంలో 49,600 కొత్త గృహ యూనిట్లను ప్రారంభించగా, ఇదే సమయంలో కేవలం 26 వేల యూనిట్లు మాత్రమే అమ్ముడయ్యాయి. గత ఏడాదితో పోలిస్తే కొత్త ప్రాజెక్టుల ప్రారంభం 37 శాతం మేర ఎగబాకగా.. అమ్మకాలు మాత్రం 13 శాతం క్షీణించడం మార్కెట్‌లోని మందగమనానికి అద్దం పడుతోంది. ప్రస్తుత అమ్మకాల వేగాన్ని బట్టి చూస్తే.. అందుబాటులో ఉన్న ఈ నిల్వలన్నీ అమ్ముడవడానికి దాదాపు 29 నెలల సమయం పట్టే అవకాశం ఉంది. దేశంలోని ప్రధాన మెట్రో నగరాల గృహ మార్కెట్లలో ఇది అత్యధిక స్థాయిలలో ఒకటి. నగరంలోని పశ్చిమ, వాయువ్య హైదరాబాద్ ప్రాంతాలలో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంది. ఐటీ కారిడార్‌కు చేరువలో ఉన్న ఈ ప్రాంతాలలో గత కొంతకాలంగా భారీ ఎత్తున నిర్మాణ కార్యకలాపాలు జరగడంతో, మొత్తం అమ్ముడుపోని అపార్ట్‌మెంట్లలో అత్యధిక వాటా ఇక్కడే పేరుకుపోయింది. దీనికి తోడు, డెవలపర్లు సామాన్య, మధ్యతరగతి గృహాల కంటే ఖరీదైన లగ్జరీ అపార్ట్‌మెంట్ల నిర్మాణంపైనే ఎక్కువ దృష్టి సారించడం మరో సవాలుగా మారింది. అమ్ముడుపోని ఇళ్లలో దాదాపు సగం యూనిట్ల ధర రూ. 1.5 కోట్లకు పైగా ఉండటంతో.. వాటిని కొనుగోలు చేయగల సామర్థ్యం ఉన్న వారి సంఖ్య పరిమితమవుతోంది. ఞశ్రీంశీ =ఱ్ఱ హైదరాబాద్ రియల్ ఎస్టేట్ అసలు పరిస్థితి ఇదే.. బతికేదే కష్టం..ఇక ఈఎంఐలతో ఇల్లు కొనడమా.. అయితే అమ్ముడుపోని నిల్వలలో సుమారు 21 శాతం యూనిట్లు మాత్రమే స్వ



డింపుల్ హయాతికి ఇంకా పెళ్లి కాలేదా.. వైరల్ కామెంట్స్‌కు హీరోయిన్ క్లారిటీ!

సినీ తారలు ఏదైనా సినిమా వేదుకలో కాస్త సన్నిహితంగా కనిపిస్తే చాలు.. వారి వ్యక్తిగత జీవితాలపై సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు మొదలవుతుంటాయి. తాజాగా టాలీవుడ్ హీరోయిన్ డింపుల్ హయాతి విషయంలోనూ ఇదే జరిగింది. యంగ్ హీరో శర్వానంద్‌తో కలిసి ఆమె నటించిన పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'భోగి' నవంబర్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన ట్రైలర్ లాంచ్, ప్రీ రిలీజ్ వేడుకలో డింపుల్ వ్యవహరించిన తీరు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా తన పెళ్లి గురించి ఆమె ఇచ్చిన సమాధానం నెట్టింట వైరల్ అవుతోంది. 'భోగి' ప్రీ రిలీజ్ వేడుకకు మందారం రంగు చీరలో హాజరైన డింపుల్ హయాతి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా హీరో శర్వానంద్‌ను ఆమె ఎంతో ఆప్యాయంగా పలకరించారు. అంతేకాకుండా ఆయన భుజంపై తల వాల్చి నవ్వుతూ మాట్లాడుతున్న ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. సహనటుల మధ్య ఉన్న స్నేహపూర్వక అనుబంధాన్ని కొందరు నెటిజన్లు మరో కోణంలో చూస్తూ కామెంట్లు చేయడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో ఓ మీమ్ పేజీలో పోస్ట్ చేసిన వీడియో కింద ఓ నెటిజన్.. "శర్వానంద్‌లాగే డింపుల్ హయాతికి కూడా పెళ్లయిపోయింది కదా?" అంటూ కామెంట్ చేశాడు. నెటిజన్ చేసిన కామెంట్‌కు డింపుల్ హయాతి వెంటనే స్పందించారు. "నాకు ఇంకా పెళ్లి కాలేదు" అంటూ నవ్వుతున్న ఎమోజీలతో సమాధానం ఇచ్చారు. దీంతో ఆమె కామెంట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తన వివాహంపై గతంలో వచ్చిన వార్తలకు డింపుల్ స్వయంగా క్లారిటీ ఇచ్చినట్లయింది. నిజానికి డింపుల్ హయాతి పెళ్లి గురించి గతంలోనూ పలుమార్లు ప్రచారం జరిగింది. 2023లో జూబ్లీహిల్స్‌లోని ఆమె నివాసం వద్ద ఓ ఐపీఎస్ అధికారి కారుకు సంబంధించిన వివాదం సమయంలో విక్టర్ డేవిడ్ పేరు వార్తల్లోకి వచ్చింది. అలాగే 2025లో ఇంట్లో పనిచేసే సిబ్బందితో జరిగిన వివాదం సందర్భంలోనూ ఆయన పేరు ప్రస్తావనకు వచ్చింది. అప్పట్లో కొన్ని కథనాల్లో విక్టర్ డేవిడ్‌ను డింపుల్ భర్తగా పేర్కొనడంతో ఆమెకు వివాహమైందని పలువురు భావించారు. అయితే తాజాగా తనకు ఇంకా పెళ్లి కాలేదని ఆమె స్పష్టం చేయడంతో ఈ ప్రచారానికి తెరపడినట్లయింది. మరోవైపు శర్వానంద్‌తో డింపుల్ హయాతి కనిపించిన సన్నిహిత దృశ్యాలపై కూడా సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది.



యశ్ మాస్టర్, ధనశ్రీ వర్మ జోడిగా 'హే కన్నమ్మ'.. ఆకట్టుకుంటున్న ట్రైలర్!

ప్రముఖ టాలీవుడ్ నిర్మాత దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై, హర్షిత్ రెడ్డి మరియు హన్షిత నిర్మాతలుగా, జీ స్టూడియోస్ సమర్పణలో తెరకెక్కుతున్న యూత్‌ఫుల్ మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'హే కన్నమ్మ' నూతన దర్శకుడు శశి కుమార్ ముతులూరి రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను తాజాగా చిత్రబృందం విడుదల చేసింది. విడుదలైన కొద్దిసేపట్లోనే ఈ ట్రైలర్ సోషల్ మీడియాలో విశేష స్పందనను అందుకుంటూ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. మొదట ఈ చిత్రాన్ని 'ఆకాశం దాటి వస్తావా' అనే టైటిల్‌తో ప్రకటించినప్పటికీ, కథాంశం మరియు సంగీతానికి మరింత దగ్గరగా ఉండేలా మేకర్స్ 'హే కన్నమ్మ'గా పేరు మార్చారు. బుల్లితెర డ్యాన్స్ షోల ద్వారా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ కొరియోగ్రాఫర్ యశ్ మాస్టర్ (యశ్వంత్) ఈ చిత్రంతో పూర్తిస్థాయి హీరోగా తెలుగు వెండితెరకు పరిచయమవుతున్నారు. మరోవైపు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్, డ్యాన్సర్ ధనశ్రీ వర్మ ఈ సినిమా ద్వారా టాలీవుడ్‌లో కథానాయికగా తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఇద్దరూ అద్భుతమైన డ్యాన్సర్లు కావడంతో, తాజాగా విడుదలైన ట్రైలర్‌లో వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ, డ్యాన్స్ మూమెంట్స్ మరియు ఎమోషనల్ సన్నివేశాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ చిత్రంలో కార్తీక మురళీధరన్, వెంకటేష్ కాకుమాను, బ్రహ్మాజీ తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రముఖ గాయకుడు కార్తీక్ ఈ సినిమాకు స్వరాలు సమకూర్చగా, జయ్ కృష్ణ నేపథ్య సంగీతం అందించారు. ఇప్పటికే సెన్సార్ బోర్డు నుండి 'ఖ/ూ' సర్టిఫికేట్ పొందిన ఈ మ్యూజికల్ రొమాంటిక్ డ్రామాను నవంబర్ 27, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయడానికి చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది.

మెగాస్టార్ మెగావర్స్.. అందుకే మిస్ చేశారు..!

మెగాస్టార్ చిరంజీవి టాక్ షో కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే ఈ టాక్ షోకు మెగావర్స్ అనే పేరు కూడా పెట్టారు. ఈ షో వచ్చే నెలలో నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. అయితే ఎప్పటి నుంచి అనేది అఫీషియల్ ప్రకటన రావాల్సి ఉంది. ఈ షోను ఈనెల 30న అధికారికంగా లాంఛ్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్రచారంలో భాగంగా పోస్టర్స్ నగరమంతా అంటించారు. అయితే వీటిలో చిరంజీవి పేరులో ఎన్ లెటర్ మిస్ చేశారు. ఇంతకీ ఆ లెటర్ ఎందుకు మిస్ చేశారని నెట్టింట చర్చ మొదలైంది. తాజాగా నెట్‌ఫ్లిక్స్ అందరి అనుమానాలకు తెరదించింది. ఈ టాక్ షోకు సంబంధించి ఎన్ లెటర్ మిస్ కావడంపై వీడియోను రిలీజ్ చేసింది. ఆ అక్షరంతో మెగా కోలబరేషన్ కుదిరేసింది.. మెగా నవ్వులు, మెగా ముచ్చట్లు అన్ని ఓకే చోట ?అంటూ వీడియోకు క్యాప్షన్ ఇచ్చింది. ఆ చీ అక్షరానికి నెట్ ఫ్లిక్స్ లోగో వచ్చేలా రివీల్ చేశారు. ఇది నా అడ్డా అంటూ ఈ వీడియోలో ముగించారు. ఈ షో పూర్తి వివరాలు 30న జరిగే లాంఛ్ ఈవెంట్‌లో వెల్లడించనున్నారు.





రజినీకాంత్ 'ధర్మన్' షూటింగ్‌పై కీలక అప్‌డేట్.. డిసెంబర్ మూడో వారానికే పూర్తి?

సూపర్ స్టార్ రజినీకాంత్ వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. ఇటీవల 'జైలర్ 2'తో బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన ఆయన.. ఇప్పుడు మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో బిజీగా ఉన్నారు. యువ దర్శకుడు అశ్వత్ మారిముత్తు తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి 'ధర్మన్' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. ఈ సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ మూవీ షూటింగ్‌కు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త కోలీవుడ్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. 'ధర్మన్' చిత్రాన్ని మేకర్స్ ఎంతో పక్కా ప్రణాళికతో తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. అనుకున్న షెడ్యూల్స్ ప్రకారమే షూటింగ్ కొనసాగిస్తూ వీలైనంత త్వరగా సినిమాను పూర్తి చేయాలని దర్శకుడు అశ్వత్ మారిముత్తు భావిస్తున్నారట. ఈ క్రమంలో డిసెంబర్ మూడో వారానికల్లా మొత్తం షూటింగ్‌ను ముగించాలని చిత్ర బృందం లక్ష్యంగా పెట్టుకున్నట్లు కోలీవుడ్‌లో ప్రచారం జరుగుతోంది. షూటింగ్ పూర్తయితే మిగిలిన పోస్ట్ ప్రొడక్షన్ పనులపై దృష్టి పెట్టేందుకు మేకర్స్‌కు సమయం దొరుకుతుంది. అయితే షూటింగ్ పూర్తి చేసే తేదీపై చిత్ర బృందం నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ సినిమాకు సంబంధించి ప్రధానంగా సంగీత పనులు మిగిలి ఉన్నట్లు కోలీవుడ్ వర్గాల సమాచారం. రజినీకాంత్ సినిమాలకు అనిరుధ్ అందించే సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంటుంది. 'ధర్మన్' విషయంలోనూ ఆయన నుంచి అదిరిపోయే ఆల్బమ్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఆశిస్తున్నారు అభిమానులు.ఇటీవలే వివాహం చేసుకున్న అనిరుధ్ కొంత విరామం తర్వాత తిరిగి ఈ సినిమా సంగీత పనుల్లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఆయన ఎంట్రీతో సినిమా మ్యూజిక్ పనులు మరింత వేగం పుంజుకుంటాయని సమాచారం.

PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040